జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 22 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ

- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ



## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ
- రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుంది
- శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుంది

### గ్రామ సచివాలయాల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా

# పోస్టుల భర్తీ

- విట్, ఎస్ఆర్ఎం యూనివర్శిటీలకు అదనంగా వంద ఎకరాలు
- అమరావతి నిర్మాణ పనులకు రూ.904.00 కోట్లకు ఆమోదం
- మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం



**అమరావతి**

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2,778 పోస్టులను డిప్యుటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంతో భర్తీ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గురువారం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూమి (వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం, 2006 (%చీ%అఔఅ చట్టం) రద్దు చేసే నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు చట్టం, 2016, ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2014, ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ చట్టం, 1920 %-% ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలు చట్టం, 1965లకు కొన్ని సవరణలు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదం వలన - మిగతా3లో



### అవినీతి చేయడంలో..మంత్రులకు

## చంద్రబాబే 'ఇన్స్పిరేషన్'

- వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం నెరిపి తనకు మేలు జరిగేలా చేయాలని
- మంత్రుల అవినీతిని తట్టుకోలేక పారిపోతున్న అధికారులను వెంటాడి మరీ వేధిస్తున్నారు
- నిజాయితీగా పనిచేసే ఉద్యోగులకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రయారిటీ ఏంటో అర్థమైపోతుంది
- మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

**శ్రీకాకుళం**

రాష్ట్రంలో సీఎం చంద్రబాబుతో అవినీతిలో ఆయన కేబినెట్‌లోని మంత్రులు కూడా పోటీ పడుతున్నారని మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మండిపడ్డారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మంత్రుల అవినీతిని తట్టుకోలేక పారిపోతున్న అధికారులను వెంటాడి మరీ వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా3లో



## సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

# జగన్ మద్దతే బీజేపీకే!




- బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు
- మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్‌ను బీజేపీ భావిస్తుంది
- అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది.
- తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి
- ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు

**గుంటూరు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోక పోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్‌పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం - మిగతా3లో



## మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..

- త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు
- ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా
- అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిది
- క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడి
- అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి

### 65 లక్షల మంది మహిళల

## ఉచిత ప్రయాణం

- లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులిచ్చేందుకు యోచిస్తున్నాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- స్త్రీశక్తి పథకం సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి**

స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన ఆరు రోజుల్లోనే రాష్ట్రంలో 65 లక్షల మందికిపైగా మహిళలు ఉచిత బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు యోచిస్తున్నామని పేర్కొన్నారు. సూపర్-6లో - మిగతా3లో

## బీఆర్ నాయుడు మూల్యం చెల్లించుకోక తప్పదు



- టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి
- అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి ఏమాత్రం లేదు
- జుట్టు తెప్పిస్తామని, మోకాళ్ల నొప్పులు తగ్గిస్తామని మోసం చేశారు
- బీఆర్ నాయుడు చీటర్. బ్రోకర్ రాజకీయాలు చేసే వ్యక్తి
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

# గ్రామ సచివాలయాల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ లాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్%-%అగ్రికల్చరల్ పర్పసెస్) చట్టం, 2006 రద్దు చేయడం వలన ఏర్పడే చట్టపరమైన అంతరాన్ని పూరించేందుకు మరియు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్చడంలో ఏకరూప ప్రక్రియను నెలకొల్పేందుకు ప్రధాన పట్టణాభివద్ధి చట్టాలలో ఎక్సటర్నల్ డెవలప్‌మెంట్ చార్జీలను కలుపుతూ సవరణలు చేయడం జరుగుతుంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రంలో ప్రధాన ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివద్ధికి అవసరమైన నిధుల సేకరణకు ఒక వ్యవస్థీకత విధానం ఏర్పడి, పెద్ద రోడ్లు, ఫ్లైఓవర్లు, ప్రాంతీయ పార్కులు మరియు ఇతర నగర సౌకర్యాల అభివద్ధికి సహాయపడుతుంది. గుంటూరులో తెలుగు దేశం పార్టీ కార్యాలయానికి 2954 చదరపు గజాల మునిసిపల్ భూమిని 33 సంవత్సరాల ఎకరానికి రూ.1,000 చొప్పున అద్దె వసూలు చేసే పద్దతిలో ఇవ్వడానికి, 99 సంవత్సరాల వరకు పొడిగింపు చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తూ అద్దెకు ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతి క్యాపిటల్ సిటీ, ఆంధ్రప్రదేశ్‌లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద గ్రామ పంచాయతీలలోని ల్యాండ్ పూలింగ్ సిస్టమ్ లోని జోన్లలో మౌలిక సౌకర్యాల అభివద్ధికి, ఏడు సంవత్సరాల నిర్వహణ మరియు రక్షణతో ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్ మరియు కన్స్ట్రక్షన్ ఉ్కఇ మోడ్ కింద జోన్ వారీగా టెండర్లను ఆహ్వానించేందుకు అనుమతినిస్తూ "అభివద్ధి మౌలిక సదుపాయాల కార్యక్రమం" కోసం రూ.904.00 కోట్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. టెండర్ల ఆహ్వాన ఆమోదం వలన అమరావతి నిర్మాణ పనులు వేగవంతమయ్యేందుకు, మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టేందుకు వీలు కలుగుతుంది. అమరావతిలో ప్రపంచ స్థాయి విద్యాసంస్థల ఏర్పాటుకై చేస్తున్న స్థల సేకరణ, అభ్యున్నతి, మౌలిక వసతుల కల్పనకు, విద్యా వ్యాప్తికి ఉపయోగపడుతుంది. విట్, ఎస్ఆర్ఎం విద్యా సంస్థల విస్తరణకు ఒక్కొక్క విద్యా సంస్థలకు అదనంగా మరో 100 ఎకరాల చొప్పును ఇవ్వనున్నారు. గ్రామ/వార్డు సెక్రటేరియట్‌లో 2778 పోస్టులను డిప్యుటేషన్/ అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలోని తల్లూరు గ్రామంలో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని కిలోమీటర్ 45.195 వద్ద తోట మెయిన్ కెనాల్‌లో ప్రస్తుతం ఉన్న ్క ఇ ప్రెషర్ మెయిన్‌ను %వీ% ప్రెషర్ మెయిన్‌తో మార్చే పనికి టెండర్లను ఆహ్వానించి మరియు రూ.5167.80 లక్షలకు పరిపాలనా ఆమోదం ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ టెన్నిస్ ప్లేయర్ శ్రీ సాకేత్ సాయి మైనేనికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్%-%ఐ సర్వీసెస్) గా ఉద్యోగం ఇవ్వడానికి అ.్క (అపాయింట్మెంట్స్ టు పబ్లిక్ సర్వీసెస్ అండ్ రేషనలైజేషన్ ఆఫ్ స్టాఫ్ ప్యాటర్న్ అండ్ పే స్ట్రక్చర్) చట్టం, 1994 (చట్టం 2 ఆఫ్ 1994) లోని సెక్షన్ 4ను సవరించేందుకు అ్క శాసనసభ బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. శ్రీ సాకేత్ సాయి మైనేని 2014లో దక్షిణ కొరియాలోని ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాన్ని మరియు పురుషుల డబుల్స్‌లో రజత పతకాన్ని సాధించారు. అలాగే 2016 మరియు 2019 సంవత్సరాల్లో జరిగిన ఆసియా క్రీడల్లో 2 స్వర్ణ పతకాలు మరియు 2 రజత పతకాలను సాధించారు. మొత్తంగా 15 అంతర్జాతీయ ఛాలెంజర్ టైటిల్స్ మరియు 28 అంతర్జాతీయ ఫ్యూచర్ టైటిల్స్ గెలుచుకున్నారు. వీరి అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 2017లో ప్రతిష్టాత్మక అర్జున అవార్డు ప్రదానం చేయబడింది. భారతదేశానికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా వీరిని రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా నియమించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర ప్రయోజనాలకు భూమి మార్పు చట్టం, 2006ను రద్దు చేసే డ్రాఫ్ట్ బిల్లు ఆమోదం కోరే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను ప్రోత్సహించే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా, 2006 చట్టం కింద మార్పిడికి అనుమతి పొందే ప్రక్రియ గజిబిజిగా, అనవసరమైన విధానపరమైన సంక్లిష్టతలతో కూడుకున్నదిగా పరిగణించబడుతోంది. ప్రస్తుత పరిపాలనా ప్రక్రియలు మరియు మరింత పౌర%-%కేంద్రిత విధానం యొక్క అవసరం నియంత్రణ వ్యవస్థల సరళీకరణను అవసరం చేస్తుంది. ఈ రద్దు నియంత్రణ విధుల అధిక్రమణను నివారించి, ఇతర ప్రస్తుత చట్టాల చట్రంలో భూమి అభివద్ధికి మరింత సమర్థవంతమైన మరియు సరళమైన ప్రక్రియను సులభతరం చేస్తుంది.

చిత్తూరు జిల్లా కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధి కోసం పిపిపి కన్సెషనర్ సేకరణను ప్రారంభించడానికి అ్క విమానాశ్రయానికి ఆమోదం కోసం ముసాయిదా ఖఉ్కని ఆమోదించడం మరియు ఏ?ఈఇ్క రుణాన్ని ఉపయోగించుకుని భూసేకరణ %-% యుటిలిటీల బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం మరియు ప్రతిపాదిత విమానాశ్రయం కోసం బాహ్య మౌలిక సదుపాయాల కల్పనకై మౌలిక వసతులు మరియు పెట్టుబడులు శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

నారావారిపల్లిలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకల సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయడానికి మరియు ఎటువంటి ఆర్థిక చిక్కులు లేకుండా ఇప్పటికే మంజూరు చేయబడిన పోస్టుల స్థానంలో (18) అదనపు పోస్టుల కల్పనకై వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

# అవినీతి చేయడంలో..మంత్రులకు చంద్రబాబే 'ఇన్స్పిరేషన్'

-మొదటిపేజీ తరువాయి

మంత్రి అచ్చెన్నాయుడి అవినీతికి సహకరించలేదనే కారణంతోనే ఆగ్రోస్ జీఎం రాజమోహన్‌ని ఈ ప్రభుత్వం బదిలీ చేసి, ఆయన స్థానంలో అవినీతి కేసులున్న జూనియర్ అధికారిని నియమించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే... కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక నిజాయితీగా పనిచేసే అధికారులకు కనీస గౌరవం లేకుండా పోతోంది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తన అవినీతికి సహకరించలేదనే కారణంతో సీనియర్ అధికారి ఏపీ ఆగ్రోస్ జీఎం రాజమోహన్‌ను బదిలీ చేసి, ఆ స్థానంలో అర్హత లేని చిన్న స్థాయి ఉద్యోగిని తెచ్చిపెట్టుకున్నారంటే నిజాయితీగా పనిచేసే ఉద్యోగులకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రయారిటీ ఏంటో అర్థమైపోతుంది.

వ్యవసాయ యంత్ర పరికరాల తయారీదారులతో మధ్యవర్తిత్వం నెరిపి తనకు మేలు జరిగేలా చేయాలని మంత్రి పేషీ నుంచి ఆగ్రోస్ జీఎం రాజమోహన్ కి తీవ్రమైన ఒత్తిడి వచ్చింది. కానీ దానికి ఆయన అంగీకరించకుండా సెలవుపై వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో అవినీతి ఆరోపణలు, పెండింగ్ కేసులన్న జూనియర్ అధికారిని తీసుకొచ్చి నియమించడం చూస్తుంటే అవినీతికి ఈ ప్రభుత్వం ఏవిధంగా పెద్దపీట వేస్తుందో చెప్పకనే చెప్పింది. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న ఏపీలో రైతులకు ఏవిధంగా మేలు చేయాలో ఆలోచించాల్సిందిపోయి కమీషన్ల ద్వారా జేబులు ఎలా నింపుకోవాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్కెచ్ వేసుకోవడం సిగ్గుచేటు. ఆగ్రోస్ జీఎం రాజమోహన్ బదిలీ



వెనుక ఏం కారణాలున్నాయో స్పష్టం చేయాల్సిన బాధ్యత అచ్చెన్నాయుడిపై ఉంది. మంత్రి అచ్చెన్నాయుడు ఎంతగా వేధించి ఉండకపోతే సీఎస్‌కి లేఖ రాసి మరీ ఆయన వెళ్లిపోతారు? సమర్థవంతమైన నిజాయితీగల అధికారులకు ఈ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా? ప్రజలకు మేలు చేయాలనుకున్న అధికారులను వేధించి ట్రాన్స్ఫర్లతో సన్మానిస్తారా? జరగని లిక్కర్ కుంభకోణాన్ని సృష్టించి వైయస్సార్సీపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్న ఈ ప్రభుత్వం, అవినీతికి ప్రేరేపిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడిపై ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలి.

**ఉచిత పంటల బీమాను ఎత్తేశారు:**

వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన ఉచిత పంటల బీమాను కూటమి ప్రభుత్వం వచ్చాక ఎత్తివేసింది. గత వైఎస్ జగన్ పాలనలో ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం చెల్లించిన బీమా వల్ల వారికి పెద్దగా నష్టం లేకపోయేది. కానీ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. వరి, అరటి, మామిడి, మిర్చి, పొగాకు రైతులు తాము కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారు. అన్నదాత సుఖీభవ పేరుతో రైతుల్ని ఈ ప్రభుత్వం వంచించింది. కేంద్రం అందించే సాయంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు ఇస్తామని మాట మార్చారు. అధికారంలోకి వచ్చిన 14 నెలలుగా రైతులను ఈ ప్రభుత్వం దగా చేస్తూ వస్తోంది. కూటమి నాయకుల అవినీతి వ్యవహారాలను వైఎస్సార్‌సీపీ ప్రస్తావించినప్పుడు వాటికి సమాధానం చెప్పుకోలేక గత ప్రభుత్వం అంటూ ఏడాదిగా మాపై బురదజల్లుతూనే ఉన్నారు. పొద్దస్తమానం వైఎస్ జగన్ పేరు తల్చుకోకుండా కూటమి నాయకులకు రోజు కూడా గడవడం లేదు.

# మన బలం..బలగం అంతా అదే

ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా ఇచ్చిన 'మేడిన్ ఇండియా' పిలుపు దేశ పౌరులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. భారతీయ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయుం.. భారత వస్తువులనే కొందాం అనే నినాదం విస్తృతమవుతోంది. జనంలోకి వెళ్తోంది. పండుగల వేళ.. ఇది శుభ పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రాజ్యాంగం పౌరులకు హక్కులను అందించినట్లే, ప్రాథమిక బాధ్యతలను కూడా నిర్దేశించింది. రోడ్లు, డ్రైనేజీ బాగోలేక పోతే.. వ్యవస్థలను, అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటాం. ఇలాగైతే దేశం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందంటూ ఆవేదన చెందుతాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. అయితే, మన హక్కుల కోసం ఎలాగైతే గొంతెత్తుతామో.. దేశానికి అవసరమైనప్పుడు మన వంతు కర్తవ్యం నిర్వర్తించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతల గురించి చిన్నప్పుడు పాఠశాలలోనే చదువుకున్నాం. అయితే, ఆ బాధ్యతలను పాటించాలనే విషయం మర్చిపోతుంటాం. దేశానికి అండగా నిలబడాలని ప్రధాని నరేంద్ర మోదీ.. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా ప్రజలకు పిలుపునిచ్చారు. 'మేడిన్ ఇండియా' వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. భారతీయ వస్తువులను వాడితేనే, దేశం ఆత్మ నిర్భరత సాధిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అయితే, దేశ అభివృద్ధిలో పౌరుల బాధ్యత కూడా కీలకమని ప్రధాని మోదీ గుర్తు చేశారు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఉద్యోగ అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుంది. ఈ బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక రంగాల్లో ఉత్పత్తులను తయారు చేస్తున్న స్థానిక బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. నిత్యావసర వస్తువుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఔషధాల వరకు వివిధ రకాల ఉత్పత్తులను భారతీయ కంపెనీలు అందిస్తున్నాయి. వస్తువులు కొనుగోలు చేసే ముందు 'మేడ్ ఇన్ ఇండియా' లేబుల్‌ను తనిఖీ చేయడం ద్వారా స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వవచ్చు. 'మేడిన్ ఇండియా' వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. ఈ చర్య దేశంలో డబ్బు రొటేషన్‌ను పెంచుతుంది, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుంది, నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుంది. స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగితే, కంపెనీలు ఉత్పత్తిని విస్తరించి, మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాయి. ఇది దేశ జీడీపీని పెంచడమే కాక, రూపాయి విలువను బలోపేతం చేస్తుంది. అదనంగా, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వల్ల విదేశీ మారక నిల్వలు రక్షించబడతాయి. స్థానిక బ్రాండ్లకు మద్దతు ఇవ్వడం వల్ల కంపెనీలు ఆవిష్కరణలు, పరిశోధనలలో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి, దీనివల్ల ఉత్పత్తుల నాణ్యత మెరుగవుతుంది. ఇది భారతీయ కంపెనీలను అంతర్జాతీయంగా పోటీపడే స్థాయికి తీసుకెళ్తుంది. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు, ముఖ్యంగా చవకైన ఎలక్ట్రానిక్స్, గ్యాడ్జెట్స్, భారతీయ మార్కెట్లో గణనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఇవి కొనుగోలు చేయడం వల్ల దేశ ఆర్థిక వనరులు విదేశాలకు వెళ్తాయి, స్థానిక కంపెనీలకు నష్టం కలుగుతుంది. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దిగుమతి వస్తువులకు బీఐఎస్ ప్రమాణాలను తప్పనిసరి చేస్తోంది. చైనా వస్తువులకు బదులుగా 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమలను రక్షించడమే కాక, దేశ ఆర్థిక స్వావలంబనను పెంపొందించవచ్చు. 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను కొనుగోలు చేయడం కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యత. ప్రతీ కొనుగోలు నిర్ణయం దేశంలో ఉపాధి, ఆవిష్కరణ, ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' తనిఖీ చేయడం ద్వారా పౌరులు తమ వంతు కషి చేయవచ్చు. ప్రధాని మోదీ ఆశయం సాకారం కావాలంటే, ప్రతి భారతీయుడు ఈ బాధ్యతను స్వీకరించాలి. ఈ బ్రాండ్స్ మాత్రమే కాకుండా.. మనం ఏ వస్తువు తీసుకున్నా.. దాదాపు భారతీయ కంపెనీలు దాన్ని తయారు చేస్తున్నాయి. వస్తువులు తీసుకునే ముందు దానిపై 'కంట్రీ ఆఫ్ ఆరిజిన్' చూడాలి. భారత్‌లో ఉత్పత్తి అయితే, ఇక్కడ 'మేడ్ ఇన్ ఇండియా' అని ఉంటుంది. ఆన్‌లైన్‌లో కూడా కంట్రీ ఆఫ్ ఆరిజన్ ఉంటుంది. విదేశీ బ్రాండ్స్ అయినా.. దానిపై మేడ్ ఇన్ ఇండియా అని ఉంటే.. ఆ వస్తువులు కూడా తీసుకోవచ్చు. మేడిన్ ఇండియా వస్తువులు కొంటే.. వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా వాటిని కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీని కోసం ఆయా కంపెనీలు ఉద్యోగులను పెంచుకోవాల్సి ఉంటుంది. అలా ఉద్యోగులను నియమించుకుని కంపెనీలు ప్రొడక్షన్ పెంచితే.. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. ఎక్కువ మంది దగ్గర డబ్బులు ఉంటే.. ఎక్కువ వస్తువులు కొనుగోలు చేయొచ్చు. మేడిన్ ఇండియా' వస్తువు కొనాలనుకున్నప్పుడు.. కేవలం ఒక ప్రొడక్ట్ మాత్రమే కొనడం లేదనే విషయం గుర్తుంచుకోవాలి. ఆత్మ నిర్భర, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన భారత్ కోసం ఒక్కో ఇటుక పేరుస్తున్నట్లే. ప్రపంచ దేశాలతో పోటీ పడి భారత్ సూపర్ పవర్‌గా ఎదగాలంటే.. మనం ఈ పని చేయక తప్పదు.

## 'బీఆర్ నాయుడు మూల్యం చెల్లించుకోక తప్పదు'



**తాడేపల్లి:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి లేదని అన్నారాయన. జుట్టు తెప్పిస్తామని, మోకాళ్ల నొప్పులు తగ్గిస్తామని మోసం చేశారు. టీఆర్‌పీ రేటింగ్స్ కోసం టీవీ5లో అశ్లీల ప్రోగ్రామ్‌లు వేయలేదా?.. అసలు శ్రీవారి టికెట్లు బ్లాక్‌లో అమ్ముతుంటే చర్యలేవీ? అని బీఆర్ నాయుడిని అంబటి రాంబాబు ప్రశ్నించారు. బీఆర్ నాయుడు చీటర్. బ్రోకర్ రాజకీయాలు చేసే వ్యక్తి. బాబు భజన చేసి టీటీడీ చైర్మన్ అయ్యాడు. కాలు పెట్టగానే తిరుమలలో ఆరుగురు భక్తులు చనిపోయారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ నాయుడు వ్యాపారం చేస్తున్నాడు. తిరుమల ప్రతిష్టను దెబ్బ తీస్తున్నాడు. గోవింద నామస్మరణ మరిచి దూషణలు చేస్తున్నాడు. అందుకు తగిన మూల్యం త్వరలోనే చెల్లించుకుంటాడు అని అంబటి అన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేశారు. ఏం చర్యలు తీసుకున్నారు?. అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిందే అని అంబటి డిమాండ్ చేశారు. హోంమంత్రి మైక్ ముందే మాట్లాడతారా? యాక్షన్ తీసుకుంటారా?. అమరావతి మునకపోతే హైవేకి గండి ఎందుకు కొట్టారు? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని అంబటి నిలదీశారు.

## 65 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

భాగంగా తీసుకువచ్చిన స్త్రీశక్తి పథకం విజయవంతమైందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తర్వాత మంత్రి విలేకరులతో మాట్లాడారు. స్త్రీశక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని అన్నారు. కొండ (ఘాట్ రోడ్) ప్రాంతాల్లోనూ ఉచిత బస్సు సేవలందిస్తున్నామని చెప్పారు. తిరుమలకు కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే సానుకూల ప్రకటన వెలువరించనున్నామన్నారు. రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలో ఆర్టీసీ కండక్టర్ పోస్టులనూ భర్తీ చేస్తామన్నారు. ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, సంస్థ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే పాల్గొన్నారు.

## జగన్ మద్దతే బీజేపీకే!

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు. తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. రాహుల్ పై విమర్శలు జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే. 2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.

## భారీగా తగ్గనున్న మద్యం షాపుల లైసెన్సులు

**విజయవాడ :** కొత్త బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులు, దరఖాస్తు రుసుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా తగ్గించింది. లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించేందుకు సైతం అవకాశం కల్పించింది. ఈ మార్పులు వల్ల ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటారు. లైసెన్స్ ఫీజు, అప్లికేషన్ ఫీజుల తగ్గింపు వివరాలను ప్రొహిబిషన్ ఌ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మంగళవారం ప్రకటించారు. తాజాగా జీవో ప్రకారం ఏపీలో మొత్తం 840 బార్లకు లైసెన్సులు జారీ చేస్తారు. 10 శాతం బార్‌లను గీతకులాలకు కేటాయించడంతో పాటు లైసెన్స్ ఫీజులో వారికి 650 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కడపలో బార్ లైసెన్స్ ఫీజు రూ.1.97 కోట్లు వసూలు చేయగా, అనంతపురంలో రూ.1.79 కోట్లు, తిరుపతిలో రూ.1.72 కోట్లు, ఒంగోలులో రూ.1.40 కోట్లు ఉండేది. ఏపీలో కొత్త బార్ పాలసీ విధానం ద్వారా ప్రస్తుతం ఈ నగరాల్లో ఫీజు రూ.55 లక్షలకు తగ్గించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు పట్టణంలో ఫీజు రూ.71 లక్షల నుండి రూ.35 లక్షలకు తగ్గించారు. ప్రభుత్వం జనాభా ఆధారంగా బార్ లైసెన్స్ ఫీజును ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. 50 వేల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో ఫీజు రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న పట్టణాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకుపైగా జనాభా ఉన్న నగరాల్లో రూ.75 లక్షలుగా నిర్ణయించారు. ఈ రేట్లు రిటైల్ ం4 దుకాణాలతో పోలిస్తే సుమారుగా 26 శాతం నుండి 48% వరకు తక్కువ అని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. దరఖాస్తు రుసుములో సైతం ఏపీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా దరఖాస్తు రుసుము రూ.5 లక్షలుగా నిర్ణయించారు. గత పాలసీలో, రాష్ట్రంలోని 90 శాతం పట్టణ స్థానిక సంస్థల్లో బార్‌లకు రూ.5 లక్షలకుపైగా అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి వచ్చేది. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లోని 362 బార్లకు రూ.10 లక్షల చొప్పున దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేది. చీరాల, బాపట్ల, ఒంగోలు, మదనపల్లె వంటి మున్సిపాలిటీల్లోని 399 బార్లకు రూ.7.5 లక్షలుగా రుసుము ఇప్పుడు రూ.5 లక్షలుగా నిర్ణయించినట్లు కమిషనర్ వివరించారు. కొత్త బార్ పాలసీ ప్రకారం, బార్ లైసెన్సులు ఇకపై బహిరంగ లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. దీని ద్వారా ఆరోగ్యకరమైన పోటీ ఉంటుందని కమిషనర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. పూర్తిగా పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ విధానం ద్వారా అన్ని బార్ లైసెన్సులను కేటాయిస్తారు. ప్రతి బార్‌కు కనీసం 4 చెల్లుబాటు అయ్యే దరఖాస్తు ఫారాలు ఉండాలని, తద్వారా పోటీ పెరగడంతో పాటు అడ్డదారుల దరఖాస్తులు తగ్గుతాయని సర్కార్ భావిస్తోంది. తెలంగాణలో బార్‌ల కేటాయింపులో ఒక్కో బార్‌కు 131 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల ఏపీలో రిటైల్ షాప్‌ల కేటాయింపులో ఒక్క మద్యం దుకాణానికి సగటున 26 అప్లికేషన్లు

# సింహం ఎప్పటికీ సింహమే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోటీలో పొత్తు అంశంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని.. టీవీకే సింగిల్‌గానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారాయన. గురువారం సాయంత్రం మధురై పరపతిలో జరిగిన మానాడు వేదికగా.. నాలుగు లక్షల మంది అభిమానులు,పార్టీ కార్యకర్తల కోలాహలం నడుమ విజయ్ ప్రసంగించారు. టీవీకే భావజాల శత్రువు బీజేపీ రాజకీయ విరోధి డీఎంకే ఇందులో.. ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు. మాది స్వార్థపూరిత కూటమి కాదు. ఆత్మగౌరవ కూటమి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి?. తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే టీవీకే తరపున ప్రాధాన్యం ఇస్తాం. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. తమిళ జాలర్లకు అప్పగిస్తాం. నీట్ రద్దు కోసం పోరాటం చేస్తాం.



రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టీవీకే తరపున రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. ఈ క్రమంలో.. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అడవిలో సింహం అనేది ప్రత్యేకమైంది. అది గర్జిస్తే.. ఎనిమిది కిలోమీటర్ల దాకా వినిపిస్తుంది. అలాంటి సింహమే వేటాడేది. అడవిలో గుంటనక్కలెన్నో ఉంటాయి. కానీ, సింహం ఒక్కటే ఉంటుంది. అదే అడవికి రారాజు. సింహం ఎప్పటికీ సింహమే. ఇదే మన డిక్లరేషన్ అని సింగిల్ పోటీని మరోసారి విజయ్ ధృవీకరించారు. నా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. కానీ నేనేంటో మీకు బాగా తెలుసు. నేను వాటిని సీరియస్‌గా తీసుకోను. నేను తమిళనాడు ప్రజల మాట మాత్రమే వింటాను. చిన్న నవ్వుతో విమర్శలను పక్కన పెడతాను. మా స్వరం ఆపలేని స్వరం.. మా శక్తి ఆపలేని శక్తి. రాజకీయాల్లోకి రాక ముందు.. నేను రాజకీయాలకు రాలేనన్నారు. పార్టీ స్థాపించినప్పుడు, అది సరిపోదు, ప్రజలు ఓటు వేయరని అన్నారని విజయ్ గుర్తు చేసుకున్నారు. మదురైకి వచ్చినప్పుడు నాకు అలంగానల్లూరు జల్లికట్టు, మదురై మీనాక్షి అమ్మన్ గుర్తుకొస్తారు. ఈ గడ్డకు చెందిన కెప్టెన్ విజయకాంత్‌తో అనేక అనుభవాలు నాకున్నాయి. 1967, 1977 ఎన్నికల ఫలితాలు 2026లో పునరావృతం అవుతాయి. టీవీకే ఆ చరిత్రను తిరిగి రాస్తుంది అని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.

ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ



మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు.తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# కొంప ముంచింది ఆ ఇద్దరే..
# 30 రోజులు జైల్లో ఉంటే నేతల పదవి ఊస్టింగ్..

**న్యూఢిల్లీ:** తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, కేంద్ర రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్రం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్రం ఈ వివాదాస్పద బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఇద్దరు నేతలు కారణమని తెలుస్తోంది. ఇంతకీ ఎవరా ఇద్దరు? వాళ్లు ఏం నేరం చేశారు. గతేడాది ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసులో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి పరిపాలన కొనసాగించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి సంగతి అటుంచితే.. లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవడంతో,తీవ్రమైన నేరాలకు పాల్పడి నెలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజాప్రతినిధుల్ని పదవుల్ని తొలగించేలా కేంద్రం చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ గతేడాది జూన్‌లో అరెస్టయ్యారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జైలు శిక్షను అనుభవించారు. జైలు శిక్షను అనుభవించే సమయం లో సీఎం పదవికి రాజీనామా చేయలేదు.ఆ సమయంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. కానీ ఆ



సమయంలో చట్టాన్ని ప్రవేశపెడితే ప్రతిపక్షాలపై కేంద్రం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని అపవాదు వస్తుందనే ఉద్దేశ్యంతో వేచి చూసి ధోరణిని అవలంభించింది. కొంత కాలం తర్వాత జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడంతో వివాదాస్పద చట్టం మరుగున పడింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే చట్టాన్ని అమలు చేసేలా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం కేంద్రం ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రేరేపించిన మరో కేసు తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ కేసు. డీఎంకే పార్టీలో నాలుగు సార్లు సెంథిల్ బాలాజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళనాడు మాజీ రవాణాశాఖ మంత్రి, ఉద్యోగాల పేరుతో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2023లో ఆయనను అరెస్ట్ చేసింది. దాదాపు 14 నెలలు జైల్లో ఉన్న తర్వాత 2024 సెప్టెంబర్ 26న బెయిల్ మంజూరైంది. సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలో ఎలాంటి శాఖ లేకపోయినా మంత్రిగా కొనసాగారు. ఇదే విషయంలో మద్రాస్ హైకోర్టు బాలాజీపై తీవ్ర విమర్శలు చేసింది. శాఖ లేకుండా మంత్రిగా కొనసాగడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నం కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బెయిల్ తర్వాత అన్నాడీఎంకేలో చేరి సెంథిల్ బాలాజీ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చిన మరుసటి రోజు మీరు మంత్రిగా ప్రమాణం చేశారు. ఇప్పుడు సీనియర్ కేబినెట్ మంత్రిగా ఉన్నారు. సాక్షులు ప్రభావితం అవుతారనే అభిప్రాయం రావచ్చు'అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా తప్పులు చేసి 30రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు కోల్పోయేలా బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసినట్లు సమాచారం.

# లోక్‌సభ నిరవధిక వాయిదా.. ప్రతిపక్ష నేతలపై స్పీకర్ ఫైర్

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు. విపక్షాల వల్లే ఈసారి సభ సరిగా జరగలేదని ఆయన అన్నారు. ఇక రాజ్యసభ ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా,




కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది.

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



న్యూఢిల్లీ: కొంతకాలంగా ఓట్ చోరీ అంశంపై అటు ఈసీనీ, ఇటు కేంద్రాన్ని విమర్శిస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలో అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించినట్లు తెలుస్తోంది. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా టీ బ్రేక్‌లో ఎన్డీఏ నేతలతో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో యువత టాలెంట్‌కు కొదవలేదు. చాలామంది యువ కాంగ్రెస్ నాయకుల్లో మంచి టాలెంట్ ఉంది. యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు. దాన్ని రాహుల్ గాంధీనే కల్పించడం లేదు. రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు. ఇది " కుటుంబ అభద్రతాభావం" అయి ఉండొచ్చు' అని ఎన్డీఏ నేతలతో మోదీ వ్యాఖ్యానించినట్లు సమాచారం. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు.

## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్




భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.78 లక్షల కోట్లు, చైనా విలువ రూ.49 లక్షల కోట్లు. భారతదేశం విలువ రూ.22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు. కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ చైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5-6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు. దాంతో భారతదేశాన్ని ఇంధన దిగుమతి చేసుకునే దేశం నుంచి ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చవచ్చన్నారు. హైడ్రోజన్‌ను స్వీకరించడంలో అతిపెద్ద సమస్య ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయడమేనన్నారు. ఈ రంగాల్లో వెంటనే, పెద్ద ఎత్తున పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** పెళ్లి అంటే ఒక్కటిగా కలిసి జీవించడం అని, ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా.. వ్యక్తిగతంగా జీవించడం కాదు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. వేర్వేరుగా జీవిస్తున్న భార్యాభర్తల కేసులో ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పెళ్లి చేసుకున్న జంట.. భాగస్వామి మీద ఆధారపడకుండా, వ్యక్తిగతంగా ఉంటానని చెప్పడం సరికాదు అని కోర్టు తెలిపింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా జీవించాలనుకుంటే, అప్పుడు వాళ్లు వైవాహిక బంధంలోకి వెళ్లకూడదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీవీ నాగరత్న, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలోనే.. వ్యక్తిగతంగా జీవిస్తామని.. భార్య కానీ, భర్త కానీ చెప్పడం కుదరదు అని కోర్టు చెప్పింది. ఈ విషయంలో కోర్టు చాలా స్పష్టంగా ఉందని, పెళ్లి అంటే కలిసి జీవించడం అని ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు, రెండు ఆత్మలు ఏకం కావడం అని, మీరెలా వ్యక్తిగతంగా ఉండగలరని కోర్టు ప్రశ్నించింది. పెళ్లి చేసుకున్న జంట.. వ్యక్తిగతంగా జీవిస్తానని చెప్పడం అసాధ్యమని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ ఆ జంట ఒక్కటైతే, మేం సంతోషంగా ఉంటామని, ఎందుకంటే వాళ్ల పిల్లలు ఇంకా చిన్నవయసులోనే ఉన్నారని కోర్టు చెప్పింది. గూడు చెదిరిన ఇంట్లో ఎలా ఆ పిల్లలు ఉంటారని, దీంట్లో వాళ్ల తప్పు ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఇద్దరూ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి భార్యాభర్తల మధ్య ఏదో ఒక రకమైన వివాదం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. భర్త సింగపూర్‌లో ఉంటున్నాడు. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సింగపూర్ వెళ్లేందుకు భార్య ఇష్టపడం లేదు. సింగపూర్‌లో తన భర్త ప్రవర్తన సరిగా లేదని ఆమె కోర్టుకు చెప్పింది. ఆ సమయంలో కోర్టు ఆమెను కొన్ని ప్రశ్నలు వేసింది. పిల్లల పేరిట కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని భర్తకు కోర్టు సూచన చేయగా, అయితే తాను ఎవరిపై ఆధారపడడానికి ఇష్టంగా లేనట్లు భార్య చెప్పింది. ఆ సమయంలో జస్టిస్ నాగరత్న స్పందిస్తూ మీరలా మాట్లాడకూడదని, ఒకసారి పెళ్లి అయితే, మీరు భావోద్వేగంగా, మరే రీతిలో అయినా భర్తపై ఆధారపడుతారని, ఆర్థికంగా కాకపోవచ్చు అని అన్నారు. నేను ఎవరి మీద ఆధారపడను అని చెప్పవద్దు అని, అలాంటప్పుడు ఎందుకు పెళ్లి చేసుకున్నారని జస్టిస్ నాగరత్న అడిగారు. నేను పాత కాలం మనిషినే కావొచ్చు, కానీ భర్తపై ఆధారపడను అని ఏ భార్య కూడా చెప్పవద్దు అని అన్నారు. మీరంతా చదువుకున్నవాళ్లు, సమస్యను మీరే పరిష్కరించుకోవాలని జస్టిస్ తెలిపారు.

## సంపాదకీయం

# ఏఐ..సమస్యనా? పరిష్కారమా?

'చాట్ జీపీటీలో అడిగే ప్రతి ప్రశ్నకు ఒక చుక్క నీరు ఖర్చవుతుంది'.. ఇటీవల ఒక సమావేశంలో ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన మాటలివి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు చాట్ జీపీటీకి 2.5 బిలియన్లు.. అంటే 250 కోట్ల క్వరీస్ వస్తాయి. ఈ లెక్కన తీసు కున్నా.. ప్రతి రోజు లక్షల లీటర్ల నీరు ఒక్క చాట్ జీపీటీ వంటి ఏఐకు అవసరం. అయితే ఇది సామ్ ఆల్ట్ మాన్ చెప్పిన అతి తక్కువ లెక్క మాత్రమే. దీనికి పది రెట్లు ఎక్కువ నీరు ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ ప్రకారం చూసుకున్నా.. ఏఐ వల్ల మనుషుల ఉద్యోగం, ఉపాధి మీద ప్రభావం పడడమే కాదు.. భూమిపై పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతున్నది. గ్లోబల్ వార్మింగ్ కు ఇది కారణమవుతున్నది. అయితే ఏఐ వల్ల నష్టాలను పక్కనపెడితే.. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్య, వాతావరణ మార్పుల అంచనా, ఖగోళ పరిశోధన రంగాలు ఏఐ వల్ల దూసుకుపోతున్నాయి. క్యాన్సర్ వంటి రోగాలు పూర్తిస్థాయిలో నయమయ్యేలా సమీప భవిష్యత్తులో వ్యాక్సిన్, మందులు ఏఐ వల్ల సాధ్యమయ్యే అవకాశాలున్నాయి. విద్యారంగంలోనూ సమూల మార్పులు చోటుచేసుకో నున్నాయి. ఈ నేపథ్యంలో అనేకసమస్యలకు, రోగాలకు పరిష్కారమార్గాలు చూపుతున్న ఏఐ.. తన వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యకు కూడా పరిష్కారం వెతికే ప్రయత్నం చేయాలి. ఆయా కంపెనీలు ముందుగా అటువైపు దృష్టిసారించాలి. ఏఐ వెనక ఊహించని విధ్వంసం జరుగుతున్నదని అనేక మంది పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాట్ జీపీటీ (ఓపెన్ ఏఐ), గ్రోక్ (ఎక్స్), జెమినీ (గూగుల్), డీప్ సీక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), మెటా, ఎన్విడియా, ఇంటెల్, సిస్కో, ఎక్స్ వంటి కంపెనీలు ఏఐని అభివఅద్ధి చేస్తూ వినియోగంలోకి తీసుకువస్తున్నాయి. ఇంకా అనేక కంపెనీలు ఈ రంగంలో తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్ని స్తున్నాయి. అయితే ఏఐ కోసం ఇలాంటి కంపెనీలకు డేటా సెంటర్లు అత్యంత ప్రాముఖ్యం కలిగి ఉంటాయి. ఏఐ విస్తృత వినియోగం వల్ల ఈ డేటా సెంటర్లలో ఉండే సర్వర్లు, సూపర్ కంప్యూటర్లు నిరంతరం వేడెక్కుతాయి. వీటిని చల్లబర్చ డానికి ప్రతి రోజు కోట్లలీటర్ల నీరు అవసరమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు ప్రస్తుతం 560 బిలియన్ లీటర్ల నీటిని వినియో గిస్తున్నాయి. సమీప భవిష్యత్తులో ఇది 1200 బిలియన్ లీటర్లకు పెరగవచ్చు. ఒక సాధారణ డేటా సెంటర్ రోజుకు 5 మిలియన్ గ్యాలన్ల నీటిని వాడుతుంది. ఇది 10వేల నుండి 50వేల మంది నివసించే ఒక పట్టణ ప్రజల నీటి వినియోగానికి సమానం. 2027 నాటికి ఏఐ కోసం 6.6 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు 2022లోనే 580 బిలియన్ గ్యాలన్ల నీటిని వాడాయి. ఈ నేపథ్యంలో ఏఐ కంపెనీలు వినియోగించే డేటా సెంటర్లు ఉన్న అమెరికా, ఐరోపా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో నీటి కొరత ఏర్పడుతున్నట్లు తెలుస్తున్నది. ఏఐకి నీటి కేటాయింపులు చేస్తుండడంతో స్థానిక ప్రజల తాగునీరు, వ్యవసాయ అవసరాలకు కేటాయింపులు తగ్గుతున్నా యనే విమర్శలు వస్తున్నాయి. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలు లాంగ్ ఏఐ మోడల్స్ శిక్షణ కోసం వేలకొద్దీ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో విపరీత మైన విద్యుత్ ఖర్చవుతుంది. 2023లో యూఎస్ లోని డేటా సెంటర్లు ఆ దేశ వినియోగంలో ఉన్న విద్యుత్ లో 4.4శాతం కరెంట్ ను వాడాయి. 2028 నాటికి ఇది పన్నెండు శాతానికి పెరిగే అవకాశముంది. అయితే ఆ విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించే బొగ్గు, ఇతర శిలాజ ఇంధనాల వల్ల వందల టన్నుల కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. ఏఐ కోసం వినియోగించే చిప్ ల వల్ల కూడా పర్యావరణానికి హాని ఏర్పడుతున్నది. చిప్‌ల తయారీ కోసం వేల గ్యాలన్ల శుద్ధి చేసిన నీరు అవసరం. అంతేకాకుండా సిలికాన్, బంగారం, ప్లాటినం వంటి ఖనిజాలను భూమి నుంచి వెలికి తీయడానికి భారీగా మైనింగ్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం అడవులను నిర్మూ లిస్తున్నారు. భూమి సైతం కోతకు గురవుతున్నది. అంతేకాకుండా పాడైపోయాక ఆ చిప్‌లను పారేస్తుండడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం జరుగుతున్నది. అనేక రంగాల్లోని క్లిష్టమైన సమస్యలకు పరిష్కార మార్గాలు వెతుకుతున్న ఏఐ.. ముందుగా తన వల్ల జరిగే పర్యావరణ హననానికి పరిష్కారాన్ని వెతకాలి. సౌర, పవన శక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించే ఏఐ అల్గారిథమ్స్‌ను రూపొందించు కోవాలి. తమ కంపెనీల వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని ముందుగా ఈ కంపెనీలు ప్రజలకు వివరించాలి. ప్రజలు కూడా ఏఐ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అనవసర ప్రశ్నలకు, ఏఐలో హలో, హారు, ధన్యవాదాలు వంటి పదాలకు దూరంగా ఉండాలి. ఏఐ వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతున్నాయనుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. ప్రపంచం ముందు పర్యావరణానికి సంబంధించి మరో పెద్ద సమస్య ఏర్పడే ప్రమాదముంది.

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఏ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు




నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ధ పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

# నిజాం పాలనలో హిందూ పోలీస్ కమిషనర్



పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్పెక్టర్)గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్స్ యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతి గృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తి లోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాష పట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పధ్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

# దివ్యాంగుల పెన్షన్లను రాజకీయ కక్షతో తొలగించడం దారుణం .

.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

– కూటమి ప్రభుత్వం అనర్హులు అంటూ దివ్యాంగుల పింఛన్లకు కోత పెడుతోంది ...

– దివ్యాంగుల పింఛన్ల లబ్ధిదారులను రీ వెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారు ..

**పాతపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల పింఛన్లలో కోత విధించడంపై వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన భరోసా, మద్దతును గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు దివ్యాంగుల పింఛన్లలో కోత విధిస్తూ, వారి జీవితాలను అగమ్యగోచరంగా మార్చడం అమానవీయం అన్నారు. దివ్యాంగుల పట్ల కూడా కూటమి ప్రభుత్వం రాజకీయాలు చేయడం దారుణమని మండిపడ్డారు. "ఇదేనా పాలన అంటే?" ప్రశ్నించారు. పింఛన్లను తొలగించడం ద్వారా దివ్యాంగులను నిరాధారులను చేసి, వారికి ఉన్న ఏకైక ఆధారాన్ని లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం దివ్యాంగులకు ఎంతో అండగా నిలిచిందని, పింఛన్లను పెంచి గౌరవంగా బతికేలా చేసిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. వైఎస్ జగన్ పాలనలో దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించారు. ఏ ఒక్కరి పింఛన్ తొలగించలేదు. కానీ, కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. 100 శాతం వైకల్యం ఉన్న వారిని సైతం "రీ-వెరిఫికేషన్" పేరుతో వేధిస్తోందని, ప్రభుత్వాసుపత్రులకు పిలిపించి అమానుషంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈ వెరిఫికేషన్ కేవలం పింఛన్లలో కోత కోసమే అని స్పష్టం చేశారు. వృద్ధుల పింఛన్లను కత్తిరించడానికి వెనుకాడటం లేదు, కొత్తవి ఇవ్వకపోగా ఉన్నవాటినే తొలగిస్తోంది. కనీసం దివ్యాంగుల పట్ల కూడా దయ చూపడం లేదని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సుమారు 66.34 లక్షల మందికిపైగా పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటివద్దే పారదర్శకంగా వలంటీర్ల ద్వారా అందించగా, టీడీపీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు వీటిని కేవలం 62.19 లక్షలకే పరిమితం చేసింది. ఏడాదిలో దాదాపు 4.5 లక్షల పింఛన్లను తొలగించింది. వృద్ధుల పింఛన్లు తొలగించి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వం, ఇప్పుడు దివ్యాంగుల పింఛన్లను కూడా విచక్షణారహితంగా తొలగిస్తోందని అన్నారు. మళ్ళీ మళ్ళీ సదరం సర్టిఫికెట్లు తేవాలని, వైద్య పరీక్షలు, వైకల్య శాతం తగ్గింపు పేరుతో దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేస్తోంది. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉందని, పింఛనుకు అనర్హులంటూ ప్రతి జిల్లాలో వేలాది మంది లబ్ధిదారులకు నోటీసులు జారీ అవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగులను చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా రోడ్డుపాలు చేసిందని,




పింఛనుదారులు దిక్కులేని స్థితిలో పడ్డారని, గగ్గోలు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని దివ్యాంగుల జీవితాలపై ప్రభావం చూపే ఈ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, పింఛన్లను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దివ్యాంగుల పక్షాన తమ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# వెలుగు కార్యాలయంలో నారీ శక్తి మహిళల భద్రత పై,చైతన్యం కల్పిస్తున్న పాతపట్నం సీఐ వి.రామారావు..







**పాతపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్** మహిళ భద్రత, మహిళలపై నేరాలు,నియంత్రణలో భాగంగా ,గ్రామీణ ప్రజానీకానికి, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు ' నారీ శక్తి ' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడే అత్యవసర సేవలు అయిన శక్తి యాప్,డయల్ 112, ఉమెన్ హెల్ప్ లైన్ 1091,చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ సేఫ్టీ 181, సైబర్ టోల్ ఫ్రీ 1930, ఈగల్ 1972 (మాదక ద్రవ్యాలు సమాచారం)వంటి అత్యవసర సేవలు పై క్షేత్ర స్థాయిలో సిఐ,వి.రామారావు అవగాహన కల్పిస్తున్నారు,జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది వారి పరిధిలోని గ్రామాలు, పట్టణాలు,పాఠశాలలు కళాశాల సందర్శించి మహిళా భద్రత, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాతపట్నం ఇందిరా క్రాంతి పదం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన నారి శక్తి కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలపై జరిగే నేరాలు,సమాజంలో ఆడపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలు,మహిళలు, విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు,ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు,యువత ఎదుర్కొంటున్న సవాళ్ల పై వివరిస్తూ బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలు ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల విషయంలో ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసి మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ ఆనేరగాళ్లు చేతిలో మోసపోయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలని సూచించారు. మహిళల్లో అభద్రత భావాన్ని తొలగి మహిళలపై జరుగుతున్న నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు వెలుగు ఏపీఎం సిబ్బంది పాల్గొన్నారు

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బద్వేలు రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు

**బద్వేల్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలులో జరుగుతున్న సందర్భంగా ఈనెల 23వ తేదీన భారీ బహిరంగ సభ ర్యాలీ ప్రదర్శన ఉంటుంది ఈ మహాసభలకు బద్వేల్ మండలంలోని రైతులు కార్మికులు కర్షకులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని బద్వేలు రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు ఒంగోలు నగరంలో జరుగుతున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాల పైన శంఖారావం పూరించే విధంగా ఈ మహాసభల్లో చర్చలు జరిపి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా, ప్రాజెక్టు పూర్తి కావడమే రాష్ట్ర అజెండాగా, నిరుద్యోగలకు ఉపాధి కావాలన్నా, పేదవాడికి ఇంటిజాగా ఇవ్వాలన్నా, రైతన్నలకు ఎరువులు పురుగుల మందులు రేట్లు నియంత్రించాలన్న, ఈ రాష్ట్ర మహాసభలే వేదిక కాబోతున్నాయి ఈ మహాసభలకు ప్రజలందరూ ఐక్యమై కార్మికులు కర్షకులు పేదలు, బడుగు బలహీన వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా పిలుపునివ్వడం జరిగింది ఈ బహిరంగ సభకు జాతీయ కార్యదర్శి డి రాజా గారు కే నారాయణ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సహాయ కార్యదర్శిలు ముప్పాల నాగేశ్వరరావు, జె వి సత్యనారాయణ దేశ విదేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారు. ఈ సభలలో ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలపై పాలక ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత సమగ్రత కోసం విభజన హామీలు అమలు కోసం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి కోసం పారిశ్రామిక అభివృద్ధి విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత మైనార్టీల సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని పార్టీ సంస్తగత నిర్మాణాన్ని పటిష్టం చేసి సమరశీల పోరాటాలకు సమాయత్త చేసేందుకు




సభలు వేదికగా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ మండల నాయకులు సుబ్బారెడ్డి కృప సుధాకర్ బ్రహ్మయ్య వెంకటేష్ అభిరామ్ అయ్యవారమ్మ శీను హరి బాలయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాపు గోపాలపురం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాన్ని సందర్శించిన తెలుగు తమ్ముళ్లు.



**పాతపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఈరోజు మేజర్ పంచాయతీ ఈవో,సిబ్బందితో కలిసి పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కాపు గోపాలపురం గ్రామంలోని ప్రధాన సమస్యలైన విద్యుత్, డ్రైనేజీ, కాజు వే తదితర సమస్యలను గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించిన తెలుగుదేశం నాయకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టిలో పెట్టి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని గ్రామస్తులకు భరోషా కల్పించారు పరిశీలించిన వారిలో పాతపట్నం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సైలాడ సతీష్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, తడక లోకేశ్వరరావు,వార్డు సభ్యులు గోరుశెట్టి దుర్గారావు ,కరకవలస మన్మథరావు ,సిర్ల ప్రభాకర్ రావు,ఉర్జాన నారాయణరావు,సిరిపురం శంకరరావు,డోల కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిసిన లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ ఎంపిటిసి సింగల్ విండో మాజీ అధ్యక్షులు పోల్ సుబ్బారెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ప్రభుత్వం ఆస్పత్రి కమిటీ వైస్ చైర్మన్ విజయ్ భాస్కర్ , బీసీ నాయకుడు వాసుదేవుడు లక్కిరెడ్డిపల్లి మాజీ కోఆప్షన్ నెంబర్ అజింతుల్లా, వెంకటేష్, రవి, పలువురు మనేటి నాయకులు మంత్రిని కలిసి శాలువ కప్పి ఆయనను సత్కరించి పుష్పం గుచ్ఛం అందించారు. ఈరోజు మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ ఐటీ మంత్రి నారా లోకేష్ బాబును కలిసి టిడిపి పార్టీ కండవాలు వేసుకొని టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. దీంతో మండలంలో టిడిపి పార్టీకి బలం పెరిగింది.

## చాకిబండ రామసుబ్బమ్మ బౌతికాయానికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి లో విషాదం నెలకొందివైస్సార్సీపీ నాయకులు పల్లపు రామాంజులు బంధువులు చాకిబండ రామసుబ్బమ్మ రోజు ఆకాశ్మీకంగా మరణించారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న యువ నాయకులు గజేంద్ర రెడ్డి వెంటనే సంఘటన స్థలంకు చేరుకొని చాకిబండ రామ సుబ్బమ్మ పార్థివాదేహాని సందర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బోరింగ్ సుబ్బరాయుడు ఆంజనేయులు, చంద్రశేఖర్ రంగసుబ్బయ్య శివ, నాగార్జున సుబ్బరాయుడు రంగనాయకులు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## పుష్ప సినిమా అల్లు అర్జున్ ఫ్రెండ్ క్యారెక్టర్ నటుడు కేశవ( జగదీష్)ను మర్యాదపూర్వకంగా కలిసిన జనవిజ్ఞాన వేదిక

రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**గురువారం ఉరవకొండ మండలంలోని పెన్నో బిలం పుణ్యక్షేత్రం నందు యువ డైరెక్టర్ అభి దర్శకత్వం నిర్మిస్తున్న చిత్రంలో హీరోగా నటిస్తున్న పుష్ప సినిమా అల్లు అర్జున్ ఫ్రెండ్ క్యారెక్టర్ నటుడు కేశవ( జగదీష్)ను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వెనకబడ్డ కరువు జిల్లా అయిన అనంత జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం మరియు పర్యాటక ప్రాంతమైన పెన్నోబిలంలో మంచి సందేశాత్మమైన కథలను ఎన్నుకొని చిత్రాల నిర్మించడం హర్షించదగ్గ విషయమని రానున్న రోజుల్లో మరింత మందిని డైరెక్టర్లు లొకేషన్ లో వాడుకోవడం వల్ల ఈ ప్రాంతాలను ప్రపంచానికి పరిచయం చేసిన వారు అవుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు రాజశేఖర్, నీలకంఠ,హరీష్,లక్ష్మీప్రసాద్, మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ని ప్రశాంతంగా జరుపుకోవాలని

తుగ్గలి ఎస్సై బాల నరసింహులు

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక ఈ నెల 27వ తారీఖున వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసేవారు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్ సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకోనవలెను. అలా నమోదు చేసుకున్న వాటిని అన్ని పరిశీలించి సక్రమంగా ఉన్నయెడల వాటిని ఆన్లైన్ నందు పోలీస్ వారు పర్మిషన్ ఇస్తారు..పర్మిషన్ ఇచ్చిన తరువాత విగ్రహ కమిటీ వారు ఆన్లైన్ నందు తీసి గణేష్ మండపాల దగ్గర కనపడేటట్లు లామినేషన్ చేసి ఉంచవలెను. పోలీస్ వారు సందర్శించినపుడు ఆన్లైన్ నందు స్కాన్ చేసి ఫొటోస్ ఆన్లైన్ నందు చేస్తారు. ఈ వినాయక విగ్రహాలు ఏర్పాటుకు ఎటువంటి రుసుము అవసరం లేదు.తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో 3వ రోజు నిమ్మజ్జనం చేయవలెను ఎటువంటి డీజే లకు అనుమతి లేదు.ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి .వినాయక మండపాలు దగ్గర ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా చూసుకోవాలి.వినాయక మండపాలు రోడ్డు కు అడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఏర్పాటు చెయ్యరాదు.ప్రతి విగ్రహం దగ్గర రోజు 24ఐ7 ఎవరో ఒకరు బాధ్యత కలిగిన వ్యక్తి ఉండేలా కమిటీ సభ్యులు చూసుకోవాలి.పోలీస్ వారు, వినాయక కమిటీ వారు నిర్ణయించిన రూట్ నందు మాత్రమే ఊరేగింపు గా తీసుకొని వెళ్ళాలి.నిమ్మజ్జనం జరుగు ప్రదేశలలో చిన్నపిల్లలు, మహిళలు మరియు వృద్దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.నిమజ్జనం రోజున మధ్యాహ్నం 1 గంటలకు విగ్రహాలను కదిలించి సాయంత్రం 6 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేయవలసిందిగా కోరుచున్నాము. ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా విగ్రహ కమిటీ వారు జాగ్రత్తగా చూసుకోవాలి.మండపం వద్ద కానీ, ఊరేగింపు సమయం లో కానీ ఎవరైనా వ్యక్తులు ప్రజాశాంతికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన అంటువంటి వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోనుబడతాయి.వినాయక నిమజ్జనం రోజున ఆర్గనైజర్స్, యూత్, లీడర్స్ అందరూ పోలీస్ వారికి సహకరించి నిమజ్జనం లో ఎలాంటి గొడవలు లేకుండా ఈ సంవత్సరం ప్రశాంతంగా జరిగే లాగ అందరూ పోలీస్ వారికి సహకరించాలి అని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలిపారు



# బి.వి.ఎస్ జిల్లా ఆఫీసు ప్రారంభించిన వాల్మీకి ఉద్యోగ సంఘం






రాష్ట్ర నాయకులు సాయిబాబా

**ప్రజా జ్యోతి పత్తికొండ** జుషి బోయ వాల్మీకి సమితి బివిఎస్ జిల్లా కార్యాలయం పత్తికొండ నగరం లక్ష్మీ థియేటర్ పక్కన బి వి ఎస్ జిల్లా ఆఫీసు ప్రారంభించడానికి వాల్మీకి ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు సాయిబాబా గారు, బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి, వాల్మీకి సర్పంచు, ఎంపీటీసీల సంఘం జిల్లా నాయకులు చక్కెరల్ల రాజు ఆఫీసును ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వాల్మీకి సమాజం రెండు రిజర్వేషన్లుగా కొనసాగుతున్నాము ఆంధ్రప్రదేశ్లో వాల్మీకులు ఐదు జిల్లాల్లో ఎస్టీలుగా మరి 8 జిల్లాలలో బీసీ లు గా కొనసాగుతున్నాము ఒకే రాష్ట్రంలో ఒకే కులంలో రెండు రిజర్వేషన్ కొనసాగడం దేశంలో ఎక్కడా కూడా లేదు ఒక ఆంధ్రప్రదేశ్లో మాత్రమే వాల్మీకులు రెండు రిజర్వేషన్లుగా కొనసాగుతున్నాము అఫిషల్ రికార్డు ప్రకారం వాల్మీకులు 1871 నుండి 1956 వరకు ఎస్సీ రిజర్వేషన్ లో ఉన్నాము కానీ 1956 తర్వాత వాల్మీకుల ను రెండు రిజర్వేషన్లుగా చేయడం జరిగింది దీనివలన వాల్మీకి జాతి 71 సంవత్సరాలు పైగా వాల్మీకి రిజర్వేషన్ కోల్పోవడం జరిగింది. విద్యా ఉద్యోగం ఆర్థికంగా వాల్మీకులు నష్టపోయారు దీన స్థితిలో ఉన్నారు దేశవ్యాప్తంగా వాల్మీకులు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి మా వాల్మీకి రిజర్వేషన్ ప్రస్తావన తీసుకెళ్లి పార్లమెంటులో చట్టబద్ధత అయ్యేవరకు పోరాటాలకు ఈ ఆఫీసు కేంద్రంగా కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కర్నూల్ ఈశ్వరయ్య, ఆదోని మంజునాథ్, అంబేద్కర్ రిజర్వేషన్ సంఘం రాష్ట్ర నాయకులు రాజేష్,బి వి ఎస్ జిల్లా కన్వీనర్ రాముడు, జిల్లా నాయకులు వివి నాయుడు, పత్తికొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర నాయుడు,చెన్నకేశవ నాయుడు, రవి,ఈరన్న,కాశి, నరసింహ రాజు, మురళి, ధనుంజయ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

దేశవ్యాప్త ఆందోళనలో సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా.

**బద్వేల్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా దేశవ్యాప్త ఆందోళనలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి డి పి ఓ) వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం సిడిపిఓ శ్రీదేవి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడి కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ల ద్వారా అప్లోడ్ చేయాలని వేధించడం సరికాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక ధరల బారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం మాత్రం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలల తరబడి చెల్లించకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయల పైబడి అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు, లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని, ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు చిరునామాగా మారిన యాప్ లను రద్దుచేసి, ఒక యాప్ ద్వారా మాత్రమే విధులు నిర్వహించేలా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను ఆన్లైన్ చేయడంలో మురాయిస్తున్న మొబైల్ ఫోన్ల స్థానంలో నూతన అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోన్లను అందించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలతో పాటు లబ్ధిదారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు,పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు,కో కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె. సుభాషిని, ప్రాజెక్టు నాయకురాలు జయప్రద, కళావతి,కె.వి సుభాషిణి, సుజాత, రత్న, అమ్మణ్ణి,సుధా,శోభ,సుభద్ర, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# స్త్రీ శక్తి" సూపర్ సిక్స్ సూపర్ హిట్ పై మీడియా సమావేశం నిర్వహించిన పాతపట్నం తెలుగు మహిళలు...

**పాతపట్నం ఆగస్టు 21 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వంపై కృతజ్ఞతగా సుమారు 8,000 మంది మహిళలతో ఈనెల 23న భారీ సభను ఏర్పాటుకు సన్నాహాలు.. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా స్త్రీ శక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణ పథకమును ప్రారంభించినందుకు కృతజ్ఞతగా ఈనెల 23న మధ్యాహ్నం 03:00 గంటలకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు నూతన గృహం వద్ద సుమారు 8,000 మంది మహిళలతో అభినందన సభను ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నట్లు పాతపట్నం తెలుగు మహిళలు మీడియాకు తెలిపారు స్త్రీ శక్తి పథకం పై నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తెలుగు మహిళలు స్వాతంత్ర దినోత్సవము కానుకగా ఆడపడుచులకు శ్రీ శక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంబించినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి అలాగే స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు కి మీడియా ముఖం గా ధన్యవాదాలు తెలియజేశారు సమావేశంలో పాతపట్నం మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు అనుమంచిపల్లి శ్రావణి,మాజీ ఎంపీపీ కొల్ల శారద, మాజీ జడ్పిటిసి సీమ మీనాక్షి దేవి,తెలుగు మహిళ నాయకురాలు రోహిణి,తదితరులు పాల్గొన్నారు..




## వైభవంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



**బద్వేల్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా బి.కోడూరు మండలం మేకవారిపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, హెచ్ఎం తులసి రామకృష్ణ నేతృత్వంలో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో బ్రహ్మశ్రీ కనుమళ్ళ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతి విగ్రహ స్థాపనకు ,పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ దాదన శేఖర్ రెడ్డి,మేకవారిపల్లె నీటి సంఘం అధ్యక్షులు సిద్ధు వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు పెద్దిరెడ్డి లక్ష్మీ నరసారెడ్డి,బోరెడ్డి శేషారెడ్డి మరియు టిడిపి యువనాయకులు పెద్దిరెడ్డి విజయనరసింహారెడ్డి, రచయిత ఉదయగిరి శ్రీనివాసులు,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు,విగ్రహానికి సహకరించిన దాతలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 22న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**సిద్ధవటం ఆగస్టు 21 ప్రజా జ్యోతి** సిద్ధవటం మండల పరిషత్ కార్యాలయంలో 22వ తేదీ శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ సభా భవనం నందు ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఎంపీడీవో పి రాజకుమారి తెలియజేశారు ఈ సమావేశము మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగును ఈ సమావేశమునకు ఎంపీటీసీలు జడ్పిటిసి సర్పంచులు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలియజేశారు

## చమర్తిని నియోజకవర్గ ఇన్చార్జ్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో

హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు



**సిద్ధవటం ఆగస్టు 21 ప్రజా జ్యోతి** పార్లమెంట్ పార్టీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న చమర్తి జగన్ మోహన్ రాజు ఇటీవల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలలో ఎంతో కృషి చేసి టిడిపి అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగింది గెలుపు అనంతరం ముఖ్యమంత్రిని కలిసిన ఆయనకు ఆయన జిల్లాలో చేసిన సేవలు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు రాజంపేట టిడిపి ఇన్చార్జి అప్పగించడం జరిగింది చమర్తి అభిమానులు. ఆనందోత్సవాలతో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు మరి కొంతమంది నేతలు చమ్మార్తి జగన్మోహన్ రాజును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## విద్యార్థులచే వంట పనులు పాఠశాల యాజమాన్యంపై నోటీసులు జారీ జిల్లా విద్యాశాఖ అధికారి

**సిద్ధవటం ఆగస్టు21** ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది వ్యాహారాన్ని విద్యార్థులకు అందించేందుకు వంట ఏజెన్సీలను అయితే ఉప్పరపల్లి ప్రభుత్వ ఎయిటెడ్ ఎస్పీ పివిడి హై స్కూల్ నందు భోజనంవిద్యార్థిలే వంట మనుషులుగా భోజనం ఒడ్డిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు తమ పిల్లలు ఉన్నతమైన చదువు చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని పాఠశాలకు పంపిస్తే వారి చేత వంట పనులు చేస్తున్నారని స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయంపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి,షంషుద్దీన్ విద్యార్థుల చేత భోజనం వడ్డించకూడదని అలా చేయడం సబబు కాదని వంట ఏజెన్సీ, మరియు స్కూల్ యాజమాన్యం కు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన డి సి చైర్మన్ రామభద్రరాజు

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు కాలువ గట్ల పటిష్టత, పూడికతీత తదితర పనులకు రూ.100 కోట్ల వ్యయం.**

**ముప్ప నష్టాన్ని తగ్గించాలని ఉద్దేశంతోనే పనులు చేపట్టిన మంత్రి.. రైతుల ఆందోళన చెందవద్దు**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, ఆగస్టు -21:** ఇటీవల కురిసిన వర్షాలకు వరద ముంపు యలమంచిలి మండలాన్ని తాకింది. ఇప్పటికే వరి నాట్లు వేసిన పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఈ వరద ఉధృతి పరిస్థితిని గురువారం పాలకొల్లు నీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ )చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు స్థానిక నాయకులు రైతులతో కలిసి యలమంచిలి మండలం కట్టు పాలెం పరిశీలించారు. ఈ సందర్భంగా రామభద్ర రాజు మాట్లాడుతూ గోదావరి పరివాహ ప్రాంతం, నక్కల కాలువ, తాడేరు కాలువ, కాజ, భగ్గేశ్వరం వంటి మురుకు కాలువలు అతివృష్టి కారణంగా ఏట ముంపు గురి పంట పొలాలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పదవి చేపట్టగానే పాలకులు నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 100 కోట్లు పూడికతీత, గట్లు పట్టిష్టత, తదితర ప్రక్షాళన పనులను చేపట్టారన్నారు. అందుకే నష్టం స్వల్పంగానే జరిగిందన్నారు. లక్ష్మీ పాలెం లాకులు కారణంగా సమస్య నెలకొంది అన్నారు. త్వరలోనే మంత్రి ఆ ఆ పనులను పూర్తి చేయడంతో రైతులకు ముంపు నష్టం ఉండదని తెలియజేశారు. రైతులు ఆందోళన చెందకుండా సస్యరక్షణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# తుగ్గలి మండలంలో పత్తికొండ ఇన్చార్జి డిఎల్పిఓ రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ





**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ ఇన్చార్జి డిఎల్పిఓ రామచంద్రారెడ్డి తుగ్గలి మండలంలోని గిరిగెట్ల, చెన్నంపల్లి గ్రామపంచాయతీలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఉన్నారు. ఈ తనిఖీలలో భాగంగా గిరిగెట్ల సచివాలయమును సందర్శించి కార్యాలయమును పరిశీలించారు. కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అటెండెన్స్, మూమెంట్ రిజిస్టరు, క్యాజువల్ లీవ్ రిజిస్టర్లు తప్పనిసరిగా అప్డేట్ గా ఉంచవలెనని ఆదేశించారు. అదేవిధంగా గిరిగెట్ల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు పరిసరాలలో పరిశీలించి శుభ్రం చేయించవలసిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుటకు ప్రతిరోజు రిక్షాలను పంపవలెనని ఆదేశించారు. అదేవిధంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. తరువాత చెన్నంపల్లి గ్రామ సచివాలయం సందర్శించి అక్కడ సిబ్బందిని ఆఫీసు పనివేళలో తప్పనిసరిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని పేర్కొన్నారు. తరువాత చెన్నంపల్లి గ్రామంలో ఉన్న పెద్ద చెరువులో పూర్తిగా నీరు నిండినందున అక్కడ చేపలు వదిలి వేలం వేయుటకు పంచాయతీ వారు ప్రతిపాదనలు పంపినందున, చెరువులో నీటి శాతం పరిశీలించారు. అదేవిధంగా గిరిగెట్ల మరియు చెన్నంపల్లి గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి అక్కడి కోడిగుడ్లు పాలు ఇతర పోషక పదార్థాలను పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి , పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, కార్తీక్ రంగనాథ్ సచివాలయ సిబ్బంది వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో అవినీతి తిమింగలం

- పరికరాల కొనుగోలులో మంత్రి అచ్చె నాయుడు అవినీతికి సిద్ధపడటం సరికాదు
- రాష్ట్రంలో సరిపడా ఎరువులు అందక రైతులు గగ్గోలు పెడుతున్నారు
- ఇప్పటికైనా రైతులు యొక్క ఆక్రందనలను కూటమి సర్కార్ గుర్తించాలి
- మాజీ స్పీకర్ మరియు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ ఇంచార్జ్ తమినేని సీతారాం

**ఆముదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలన అవినీతికి కేంద్ర బిందువుగా మారిందని మాజీ స్పీకర్, వైఎస్ఆర్సిపి శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ తమ్మినేని సీతారాం ఆక్షేపించారు. గురువారం ఆముదాలవలసలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అవినీతి దందాలకు పాల్పడుతున్న తీరు ఖండనీయమని ఆయన తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను వ్యక్తిగత లాభం కోసం దోపిడీ సాధనాలుగా మలచడం సరికాదన్నారు. పరికరాల కొనుగోళ్లలో అక్రమాలు, కమీషన్ల కోసం అధికారులపై ఒత్తిడి తేవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ అని తమ్మినేని మండిపడ్డారు. ఆగ్రోస్ జీఎం రాజమోహన్ పై ఒత్తిడి, వేధింపులు తట్టుకోలేక దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం మంత్రిత్వంలోని అవినీతికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ విషయంలో మంత్రి ఓఎస్డి పైన నిఘా సంస్థలు విచారించాలన్నారు. ఓ బాధ్యతాయుతమైన మంత్రి, వ్యవసాయ యంత్రాల కొనుగోళ్లలో, అంచనాల రేట్లు అమాంతంగా పెంచమంటూ, ఒత్తిడి తీసుకువచ్చిన విషయాన్ని స్వయంగా, ఓ ఉన్నతాధికారి ప్రభుత్వానికి లేఖ రాయడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. గత సంవత్సరం యంత్ర పరికరాల కొనుగోళ్లలోనూ, ప్రస్తుత కిసాన్ డ్రోన్ల పంపిణీ విషయంలోనూ అవినీతి బహిర్గతమైందని తమ్మినేని ఆరోపించారు. ప్రజల డబ్బుతో నడిచే ప్రభుత్వాన్ని దోపిడీ యంత్రంలా మార్చడం అసహ్యం అన్నారు. ఈ విధమైన అవినీతి యత్నాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి నిర్వాహకంతో కూటమి ప్రభుత్వ పరువు బజారులో పడిందన్నారు. ఈ విషయమై నిజ నిజాలను నిగ్గు తేల్చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలతో దర్యాప్తు జరపాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో, తన ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తమ్మినేని సవాల్ విసిరారు.

**సంక్షోభంలో వ్యవసాయ సాగు :**

రాష్ట్రంలో వ్యవసాయ శాఖ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని తమ్మినేని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచినా రైతుల ముఖాల్లో ఆనందం కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కురవని వర్షాలతో సాగుకు నీరందక రైతులు ఆందోళనలో మునిగిపోతున్నారని, ఒకవైపు సాగు ప్రారంభించిన వారికీ సరిపడా విత్తనాలు, ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వరి నాట్లు పూర్తయినప్పటికీ మార్కెట్లో ఎరువులు లభించక రైతులు విలవిలాడుతున్నారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఎరువులు అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. సబ్సిడీతో అందించాల్సిన ఎరువులు కూటమి నేతల ఆధీనంలోని ప్రత్యేక గోడౌన్లలో నిల్వవుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయని ఆయన అన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ నెలకొనలేదన్నారు. అప్పట్లో రైతులకు సమయానికి విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించబడ్డాయని గుర్తు చేసారు. డీబీటీ ద్వారా రైతులకు సాగు ఖర్చులు నేరుగా జమ అయ్యేవన్నారు. అందువల్ల రైతులు, రైతు కూలీలు, రైతు కుటుంబాలు ఆనందంగా ఉండేవారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల కనీసం స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బిడ్డలుగా ఉన్న కూటమి ప్రభుత్వ మంత్రులు నిజంగా రైతుల పక్షాన ఉంటే, రైతుల ఇబ్బందులు తొలగించేలా వెంటనే ముఖ్యమంత్రితో చర్చించి, తగిన చర్యలు




చేపట్టేలా చూడాలని తమ్మినేని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగేలా సకాలంలో ప్రభుత్వం స్పందించాలి. రైతుల కన్నీరు తుడిచేలా కూటమి పాలనలో నిజమైన సంకల్పం కనబడాలని తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు.

**పింఛనుదారులు కుదింపు అన్యాయం :**

గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 66.34 మంది వివిధ వర్గాల లబ్ధిదారులు సామాజిక పింఛన్లను పొందుతున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంఖ్య గణనీయంగా తగ్గి, ప్రస్తుతం నాలుగు లక్షల వరకు మాత్రమే పరిమితమైందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలను చూపుతూ సుమారు 4,50,000 మందిని పింఛన్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు.. వీరిలో వయోవృద్ధులు, వికలాంగులు వంటి అత్యంత అవసరమైన వర్గాలు కూడా ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్న వీరిని అర్థాంతరంగా జాబితా నుండి తొలగించడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో మానవతా కోణంలో ఆలోచించి, తొలగించిన లబ్ధిదారులందరినీ తిరిగి పింఛన్ల జాబితాలో చేర్చేలా పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేసారు.. సామాజిక న్యాయం, సత్యనిష్ఠతో నడిచే ప్రభుత్వమే బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. కాబట్టి ఈ నిర్ణయం తక్షణమే సవరణ చేసి, గతంలో పొందిన ప్రతి ఒక్కరికి పింఛను సదుపాయం కల్పించాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

# వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి

: గుంతకల్లు డిఎస్పి . శ్రీనివాస్

**గుంతకల్లు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం నందు ఆగస్టు 30 వ తేదిన జరగబోయే వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రతా చర్యల కోసం ఏర్పాట్లు చేసుకోవాలని గుంతకల్లు డి.ఎస్.పి ఏ.శ్రీనివాస్ తెలియజేశారు. అనంతపురం జిల్లా యస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గురువారం గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గుంతకల్లు డియస్పీ ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వన్ టౌన్ సీఐ మనోహర్, టూ టౌన్ సీఐ మస్తాన్ లతో కలసి గుంతకల్లు పట్టణంలోని వినాయక నిమజ్జనం భాగంగా గుంతకల్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దల ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఘాట్, రైల్వే గ్రౌండ్, మండీ బజారు, కోదండరామస్వామి దేవాలయం ఏరియా, కసాపురం రోడ్డు, మెయిన్ రోడ్డు, బీరప్ప సర్కిల్, నిమజ్జనం ఘాట్ లను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు ఇవ్వడం అయినది. వినాయక ఘాట్ వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేసుకొని, విగ్రహాలు నదిలోకి వేయడానికి తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని, నిమజ్జనం జరిగే ప్రదేశంలో నిమజ్జన ఊరేగింపు వెంట



వెలుతురు కోసం కరెంటు లైట్లు జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలని, వినాయక నిమజ్జనం ఊరేగింపు రూట్లలో విద్యుత్ తీగల అడ్డంగా లేకుండా చూసుకోవాలని, నిమజ్జనం ఘాట్లో వదిలేటప్పుడు క్రేన్లను ఏర్పాటు చేయాలని, మద్యం సేవించినవారు, చిన్నపిల్లలు నిమజ్జనం ర్యాలీలో రాకుండా చూసుకోవాలి అని తెలిపారు. డీజే అధిక సౌండ్ సిస్టమ్ లకు ఎలాంటి పర్మిషన్ లేవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రూరల్ ఎస్ ఐ. రాఘవేంద్ర, కసాపురం ఎస్ ఐ. వెంకటస్వామి, ప్రొబేషనరి యస్సై లు, గుంతకల్లు పట్టణ నగర ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సభ్యులు ,విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ముస్లిం మైనారిటి మత పెద్దలు, అంజుమాన్ కమిటీ సభ్యులు, గుంతకల్లు క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

## బాకరాపేటలో టిడిపి నేతల సంబరాలు



**సిద్ధవటం ఆగస్టు 21 ప్రజా జ్యోతి** రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేసి గురువారం భాకరాపేటలోని టిడిపి సీనియర్ నేత కాడే చెంచయ్య నాయుడు నివాసంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాజంపేట ఇన్చార్జిగా జగన్మోహన్ రాజును నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు సిద్ధవటం టిడిపి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## అంగవ్వాడీల వేతనాలు పెంచాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**గుంతకల్లు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దుచేయాలని, మిగిలిన 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్లో రిలాక్షేషన్ ఇచ్చి మెయిన్ వర్కర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చెయ్యాలని, గ్రాట్యుటీ జిఓలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ సుబ్బలక్ష్మికి వినిత పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, పట్టణ అధ్యక్షులు జగదీష్, నాయకులు తిమ్మప్ప, అంగన్వాడి యూనియన్ నాయకులు రేష్మ,గంగ తదితరులు పాల్గొన్నారు.

## గోకర్ణపల్లి కార్యదర్శి పై డి.ఎల్.పి. ఓ విచారణ

- పంచాయతీ నిధులు దుర్వినియోగం తో పాటు పలు సమస్యలపై కార్యదర్శి పై పిర్యాదు చేసిన టీడీపీ జిలా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పై గురువారం నాడు డి.ఎల్.పి.ఓ ఆర్ గోపీబాల విచారణ చేపట్టారు. విధి నిర్వాహణలో అలసత్వం , నిబంధనలకు విరుద్ధంగా నిధులు విత్ డ్రా చేసి తన సొంత ఖర్చులకు పంచాయతీ కార్యదర్శి వినియోగించుకోవడం తదితర అంశాలపై టిడిపి జిలా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు జిల్లా గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు .ఈ మేరకు డి.ఎల్.పి.ఓ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీపాన శ్రీరంగ నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై కార్యదర్శి టిడిపి నాయకులపై అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించడం జరిగిందన్నారు. విధి నిర్వాహణలో అలసత్వం వహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు ఈ విషయం పై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తండ్యం ,మల్కాం గ్రామాలలో సమిత్వ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బేస్లైన్ లెర్నింగ్ లెవెల్ అసెస్మెంట్






**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మోడల్ స్కూల్ లో యూత్ క్లబ్ బెజ్జిపురం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు సహకారంతో 8 వ తరగతి విద్యార్థులకు బేస్లైన్ లెర్నింగ్ లెవెల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితో పాటు 6 నుండి 9 వ తరగతి విద్యార్థులకు బేస్లైన్ రీడింగ్ లెవెల్ అసెస్మెంట్ నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాలకు కెరియర్ గైడెన్స్ ప్లానర్ అండ్ చార్ట్ అందజేశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల సంఘంను ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హెచ్ ప్రభాకర రావు , పాఠశాల సిబ్బంది , యూత్ క్లబ్ బెజ్జిపురం కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ల శ్రావణి, పి అప్పలనాయుడు , ఏ అప్పలనాయుడు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి





సిఐటియు తుగ్గలి మండల అధ్యక్షులు రంగస్వామి
అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని తుగ్గలి తాసిల్దార్ రవి కు అంగన్వాడి సిఐటియు యూనియన్ వినతి

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని తాసిల్దార్ రవి కి అంగన్వాడి సిఐటియు యూనియన్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అంగన్వాడీలకు 26,000 వేతనం ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దుచేయాలని, మినీల జీఓ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని అంగన్వాడి టీచర్ మరియు ఆయాలు పెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి పత్తికొండ మండల సిఐటియు అధ్యక్షురాలు కస్తూరిబాయ్, కుమారి,అధ్యక్షత వహించగా సిఐటియు తుగ్గలి మండల అధ్యక్షులు రంగస్వామి,అంగన్వాడి సిఐటియు అధ్యక్షురాలు కస్తూర్బాయ్ కుమారి,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని. ఈ కాలంలో పనిభారం పెరిగిందని. 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదని. వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యటం లేదని. పోషణట్రాక్టరు, బాలసంజీవిని యాపుల అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయటంలేదని. వారు తెలిపారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉందని. కాని అధికారులు లబ్దిదారుల కు ఫోటోక్యాప్చర్,ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు వెల్లడించారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటంలేదని. నెట్ సిగ్నల్లేకపోవడం సర్వర్లు పనిచేయక పోవడం వలన లబ్దిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారని. వారు తెలిపారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీలును మెయిన్ వర్కర్లగామార్చుతూ జీవో ఇవ్వాలని, యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పుచేయాలని, ఎఫ్ ఆర్ , ఇన్, అవుట్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సెంటరు నిర్వహణకు ట్యాబుల్ ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన మంత్రి మాతృ వందనం పథకంనీ కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని. గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లైన్స్ రూపొందించాలని వారు తెలియజేశారు.. వెంటనే అంగన్వాడీ యూనియన్ల ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రంగస్వామి, రైతు సంఘం నాయకుడు భాస్కర్ రెడ్డి వ్యవసాయ సంఘం తుగ్గలి మండలం అధ్యక్షులు శ్రీరాములు, అంగన్వాడి టీచర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొనగలరు.

# రద్దు చేసిన వికలాంగుల పింఛన్లను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని
## వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్డీఓ కి వినతి





**గుంతకల్లు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజి ఎమ్మెల్యే వై. వెంకటరామరెడ్డి ఆదేశాల నుసారం వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో రద్దు చేసిన అర్హులైన వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని గురువారం గుంతకల్లు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు అందజేస్తున్న టువంటి పింఛన్లను కూటమి ప్రభుత్వం వివిధ కారణాల ద్వారా రద్దు చేయడం.అందు లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గంలో 1661 పెన్షన్లను తీసివేయడం జరిగింది.రద్దు చేసిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందచేయాలని, అంగవైకల్యంతో, దివ్యాంగులు గా ఉంటూ ప్రభుత్వం నుండి పింఛన్ రూపంలో గత 10, 15 సంవత్సరాలుగా తీసుకుంటూ వస్తున్న వారి మీద కూటమి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నిలిపివేయడం దారుణమని, వారి జీవన విధానం మీద ఇది ఎంతో చేటు చేస్తుందని, ప్రభుత్వం గుర్తు చేసుకోవాలి అని అన్నారు పెన్షన్లను పునరుద్ధరించేంతవరకు, నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎన్ డి ఆర్ ఖలీల్, రాష్ట్ర నాయకులు జింకల. రామాంజనేయులు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, నాయకులు గద్దల బాబన్న, మైనార్టీ నాయకులు మరియు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉండాలి

- రైతుల సంక్షేమం కోసం పనిచేయాలి :పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు
- అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ధ్యేయం
- రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా చర్యలు: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్





**హిరమండలం , ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం, హిరమండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మామిడి రామకృష్ణారావు, వైస్ చైర్మన్ గా కోవిలాపు కృష్ణమాచర్య, జనసేనపార్టీ డైరెక్టర్ లుగా ఆధపాక అశోక్,కోళ్ల రవీంద్ర, పిరియా నారాయణరావులు, టిడిపి,బీజేపీ డైరెక్టర్ లుగా మరో 13 మంది ప్రమాణ స్వీకారంచేసి పధవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఏ .ఏం.సి అధికారులు వీరితో ప్రమాణ పత్రానిచ్చి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం హిరమండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పనిచెయ్యాలన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి నా సహాయ సాకారం ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యర్థికి నిరంతరం, నిస్వార్థంగా పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, భారత ప్రధానమంత్రినరేంద్ర మోడీ పనితీరును ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా 90 % మంది రైతాంగ కుటుంబాలని వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గంపై ఉందని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఓ నూత అధ్యాయానికి శ్రీకారం చుట్టి , నీతి, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి కలిగిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు పని చెయ్యాలన్నారు, ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన ఏ.ఎం.సి చైర్మన్ మామిడి రామకృష్ణారావు మాట్లాడుతూ పధవీ బాధ్యతలు కల్పించిన కూటమి ప్రభుత్వ అధినేతలు నారా చంద్రబాబునాయుడు, కొణిదల పవన్ కళ్యాణ్ , నరేంద్ర మోడీ , జనసేనపార్టీ జిల్లా నాయకులు, శ్రీకాకుళం సుడా చైర్మన్ శ్రీ కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గం నాయకురాలు కొరికాన భవాని, నియోజకవర్గ పి.ఓ.సి గేదెల చైతన్యలకు, స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు , జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధులు తిరుపతిరావు మాస్టర్, తులసి,జనసేనపార్టీ మండలాల అధ్యక్షులు, టిడిపి,బీజేపీ మండలాల అధ్యక్షులు, పి. ఏ .సి.ఎస్ చైర్మన్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

- పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సి. ఐ.టి.యు ) ఆధ్వర్యంలో పొందూరు మండల డిప్యూటీ తహశీల్దార్ కు ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని , ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని ,మినీల జీవో ఇవ్వాలని , సంక్షేమ పథకాలను అందజేయాలని ,గ్రాట్యుటీ జీవో లో మార్పులు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి జ్యోతి ,బి భారతి ,పి సుమలత ,కె చిన్నమ్మడు ,సి. హెచ్ సూర్యకళ ,నాగమణి , భాగ్య ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాఘవేంద్ర స్వామి దర్శించుకున్న గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి మరియు టిడిపి నాయకులు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 కార్యక్రమంలో పాల్గొన్న పిన్నింటి

- ఖరీఫ్ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల లో భాగంగా రైతులకు అందించే శిక్షణ కార్యక్రమాన్ని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ డి ఏ డి ఆర్ సి విజయ రాగోలు సైంటిస్ట్ మధు కుమార్ ఏ ఓ విజయ భాస్కర్ కేలం వెంకట రమణ పెద్ది చిన్నారావు మాదాస్ శ్రీను శంకర్ గారు కెల్ల లచ్చుము నాయుడు కెల్లా హేమంత్ కుమార్, గొర్లే హరి, గోర్లే గోవింద ప్రదీప్ సచివాలయ సిబ్బంది రైతులు, పాల్గొన్నారు.

## టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రమాదేవిని పరామర్శించిన ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 21** కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం టౌన్ కి చెందిన టీడీపీ మండల మహిళా ప్రధాన కార్యదర్శి పెండ్యాల. రమాదేవికి, ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించిన పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాసులు, వారి వెంట కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణానది వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్



**బాపట్ల ఆగస్టు 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో కృష్ణానది వరద ప్రభావిత గ్రామాలను కలెక్టర్ జె. వెంకట మురళి గురువారం పరిశీలించారు. కొల్లూరు, రేపల్లె మండల లంక గ్రామాల్లో పంట నష్టం వివరాలు తెలుసుకుని, రైతులకు భరోసా ఇచ్చారు. నష్టపోయిన వారికి పరిహారం అందజేస్తామని, అవసరమైన చోట విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం కృష్ణా బ్యారేజీ నుంచి 5.13 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని, ఏడు లక్షల క్యూసెక్కులు వస్తే 22 లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, సోషల్ మీడియా పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. చిలుమూరులంకలో యానాది కుటుంబాల సమస్యలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే రేషన్, జాబ్ కార్డులు, పక్క ఇళ్ళు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా యంత్రాంగం వరద విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఇంచార్జి జేసీ జీ. గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి కొల్లూరు మండల ఎమ్మార్వో, ఎంపిడివో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికాస కార్యక్రమాలపై స్పష్టమైన నివేదికలు పంపాం

కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల ఆగస్టు 21 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై 95 పర్సెంట్ వివరాలను వెబ్సైట్లో పొందుపరిచినట్టు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర సీఎస్ విజయానంద్ ఆధ్వర్యంలో అమరావతి నుంచి జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ వివరాలు అందజేశారు. స్వర్ణాంధ్ర, జలశక్తి మిషన్, స్వామిత్వ, స్వచ్ఛ ఆంధ్ర తదితర కార్యక్రమాల పురోగతిపై స్పష్టమైన నివేదికలు పంపినట్టు చెప్పారు. గ్రామ కంఠం ఆధారంగా స్వామిత్వ సర్వే జరుగుతోందని, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.ఓ, పంచాయతీ రాజ్, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ , టీబీ ,సిఫిలిస్ నివారణే ప్రధాన లక్ష్యం





- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్న చూపు ఉండకూడదు
- వారికి నడిచే అందించే గురించి తెలుసుకోవాలి
- ఏం. ఎన్.డి పొన్నాన త్రివేణి

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామం నందు చైల్డ్ ఫండ్ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సలహా మేరకు అడ్వకేసిమీటింగ్ మరియు ఐఇసి ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ నిర్వహించారు .గృహహింస చట్టం, దిశ, సైబర్ నేరాలు గురించి ,మత్తు పదార్థాలు వాడటం వలన కలిగే ఆరోగ్య సమస్యలు గురించి అవగాహన కల్పిస్తూ ఆ గ్రామంలో హెచ్ఐవి నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎం ఎన్ డి పొన్నాన త్రివేణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ ,టీ బి, సిఫిలిస్ నివారణ , నిర్మూలన ప్రధాన లక్ష్యనన్నారు. ఎయిడ్స్ బాధితుల పట్ల చిన్నచూపు ఉండకూడదన్నారు. వారికి ఉండే చట్టాలు గురించి, వారికి అందించే సేవలు గురించి ,ఏ. ఆర్. టి మందులు ఉపయోగాలు , ప్రభుత్వ పథకాలు కమ్యూనిటీ అందేటట్లు చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ తన యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస పి. హెచ్.సి డాక్టర్ నవీన్ కుమార్ , స్థానిక సర్పంచ్ అంబల్ల శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ జి. సునీత మహిళా పోలీస్ జి చంద్రకళ , ఎమ్మెల్ హెచ్ పి రవి తేజ ఇంకా, ఏఎన్ఎం ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, విలేజ్ వాలంటీర్స్ , జోనల్ సూపర్వైజర్ టి ఆదినారాయణ ,క్లస్టర్ లింక్ వర్కర్స్ ఉషారాణి .టి తదితరులు పాల్గొన్నారు.


## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష.కార్యదర్శుల ఎన్నికల అవకతవకలు. రదు పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుకు మండల సీనియర్ నాయకులు ఫిర్యాదు.

**అనంతగిరి మండలం. ఆగస్టు 20. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల అధ్యక్ష. కార్యదర్శుల ఎన్నికల నిర్వహణలో అనేక అవకతవకలు జరిగాయని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులుఅప్పారావు. సుబ్బారావు. భీమరాజు. గుండన్న. బాబి. బిడ్డ మహేష్. కపాటి వీరభద్రరావు. తదితరులు గురువారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్ ఆవరణలోరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసను కలిసి ఎన్నికల రద్దు కోరుతూ ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా వేంగడా. పైనంపాడు. గుమ్మ. గుమ్మ కోట. ఎగువ శోభ. లంగుపర్తి. గరుగుబల్లి. తదితర 12. పంచాయతీల అధ్యక్ష కార్యదర్శుల పేర్లు మార్పులు. అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల అబ్జర్వర్ వెంకటరమణ పేర్లు మార్పులు చేసి వై.సి.పి పార్టీకి చెందిన వ్యక్తులను అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థికి సహకరించిన వ్యక్తులను ఎంపిక చేసి అక్రమాలకు పాల్పడి ఉన్నారని అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు.అవకతవకలు జరిగిన పంచాయతీలలో తిరిగి ఎన్నికల నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు స్పందించి అవకతవకలుజరిగినట్లు తన దృష్టికి వచ్చిందని. విచారణ జరిపి అవసరమైతే తిరిగిఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీంద్ర. భాస్కర్. ఈశ్వరరావు. బిమలమ్మ. రాజ్ కుమార్. పైడిరాజు. సాంబ. గంగన్న వెంకటరావు.



కాశీపట్నం ఎంపీటీసీ ఎన్ ఆర్ పురం సర్పంచతదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి






: ప్రజా ప్రతినిధులు
వాడి వేడిగా జరిగిన పోదూరు మండల సర్వసభ్య సమావేశం
సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్
అధికారులకు సహకరించాలి.. ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటించాలంటూ హితవు

**ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ న్యూస్ పోదూరు, ఆగస్టు - 21 :** మండల శాఖ అధికారులు ప్రజా సంస్థలపై దృష్టి సారించాలని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సూచించారు. పూదూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సభ్యతి సుమంగళి అధ్యక్షతన వాడివిడిగా సాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్ హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు శాఖపరమైన పనులను సభాముఖంగా వెల్లడించగా ప్రజాప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య చర్చే వాడివిడిగా సాగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోడి విజయభాస్కర్, పాలకొల్లు డిసి చైర్మన్ పెనుమత్స రామదరాజు ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు అధికారుల నుంచి బదిలిస్తూ ప్రజా ప్రతినిధులు అధికారులు చేసే పనులకు సహకరించాలని, అదే క్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం పాటించాలని హితవు పలికారు. మండలంలో సమస్యలు సత్వరం పరిష్కరించబడాలి అంటే అధికారులు ప్రజాప్రతితుల సమన్వయం తప్పనిసరి అని ఇరువురు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. శ్రీలక్ష్మి మంగాకుమారి, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఆర్ ఐ కందుల రాంబాబు, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు నీటి సంఘం అధ్యక్షులు పంచాయతీ కార్యదర్శులు, వివిధ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వేతనాలు పెంచాలని భారీ నిరసన.

**పోదూరు, ఆగస్టు 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అఖిలభారత అంగనవాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు గురువారం పెనుగొండ మండలం కేంద్రంలో అంగన్వాడీలు, హెల్పర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో అంగన్వాడీల పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కానూరి తులసి మాట్లాడుతూ లబ్ధిదారులను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎఫ్ఆర్ఎస్ యాప్ ను రద్దు చేయాలని, కనీస వేతనాలు రూ. 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. 5జి ఫోన్లు ఇవ్వాలని,2జి ఫోనులో పనిచేయడం సాధ్యం కావడంలేదని రాష్ట్రంలో ఆగస్టు 4న ఆన్లైన్ పని నిలిపివేసి, సెంటర్ లు నిర్వహిస్తున్నామన్నారు. కానీ ఈరోజు వరకు రాష్ట్రప్రభుత్వం జాయింట్ మీటింగ్ పెట్టకుండా మొండిగా ఉందని విమర్శించారు. తక్షణం ప్రభుత్వం ఈరోజు జాయింట్ మీటింగ్ వేసి సమస్యలు చర్చించి పరిష్కరించాలని కోరారు. గ్రాట్యుటీ జీవో లో మార్పు




చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండు చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చినట్లు జీవో ఇచ్చినా మిగిలిన 1810 మినీ సెంటర్ల వర్కర్లకు క్వాలిఫికేషన్ మినహాయింపు ఇవ్వాలని వారి ఎక్స్పీరియన్స్ ను పరిగణలోకి తీసుకుని పదవీ ఉన్నత కల్పించాలని డిమాండ్ చేశారు. రేపు, ఎల్లుండా ప్రజా




ప్రతినిధులకు అంగన్వాడి సమస్యలపై వినతిపత్రాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కే యూ ఎం భవాని, పిడి.పరమేశ్వరి, కె నాగలక్ష్మి, ఎల్ ఉషశ్రీ పలువురు అంగన్వాడీలు, ఆయాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వినాయక మండపాలు, పందిళ్ల ఏర్పాటుకు ఇకపై ఆన్లైన్ అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ప్రజలకు సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. మండప నిర్వాహకులు ఈ సింగిల్ విండో విధానం ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకొని, నిబంధనల ప్రకారం క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ ) పొందవచ్చున్నారు. ఇకపై పోలీస్ స్టేషన్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే అనుమతులు పొందవచ్చని ఎస్పీ తెలిపారు. దరఖాస్తు ప్రక్రియలో ఫోన్ నెంబర్ ద్వారా ఓటీపీ నిర్ధారణ, మండపం ప్రదేశం, విగ్రహం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, నిమజ్జన సమయం మొదలైన అంశాలు నమోదు చేయాలని సూచించారు. సంబంధిత పోలీస్ అధికారులు స్థలాన్ని తనిఖీ చేసిన తరువాతే అనుమతి జారీ అవుతుందని తెలిపారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా నియమాలను పాటిస్తూ జరుపుకోవాలని, అనుమతి లేకుండా పందిళ్లు ఏర్పాటు చేయరాదని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన చిన్న సన్న కారు, కౌలు రైతులను ఆదుకోండి.



**పోదూరు, ఆగస్టు 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఇటీవల భారీ వర్షాలు కారణంగా వరిచేలు వర్షాలకు మునిగి నష్టపోయిన చిన్న సన్న కారు, కౌలు రైతులను ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. పెనుగొండ చెరుకువాడ ప్రాంతంలో సుమారు 10 ఎకరాలు మునిగి ఎందుకు పనికిరాకుండా పోయాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మునిగిపోయిన వరి చేలను పరిశీలించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు నెలల్లో రైతులు ఎకరానికి రూ. 18000/- పెట్టుబడి పెట్టి నష్టపోయారు అన్నారు. మూడు రోజులుగా రైతులు ఆయిల్ ఇంజిన్ల తో తోడు కుంటున్నారు తక్షణం అధికారులు నష్టపోయిన పంటను అంచనా వేసి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి 20 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు. బాధిత రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆగస్టు 23న కానిస్టేబుళ్ల అభ్యర్థులు సర్టిఫికేట్లతో హాజరు కావాలి

గుంటూరు ఎస్పీ



**గుంటూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గుంటూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్. సతీశ్ కుమార్, ఐపీఎస్ ప్రకటన ప్రకారం కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలి. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, గెజిటెడ్ అధికారితో అటెస్టు చేసిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తప్పనిసరిగా తీసుకురావాలని ఎస్పీ తెలిపారు.అభ్యర్థులు సమయానికి హాజరై ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే జిల్లా పోలీస్ కార్యాలయంలో సంప్రదించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రిని కలసిన కడప జిల్లా కూటమి నాయకులు





**బద్వేల్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో విజయం సాధించిన శ్రీమతి మారెడ్డి లతారెడ్డి కడప జిల్లా టిడిపి, కూటమి నాయకులు, జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ గారితో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు జడ్పిటిసిగా విజయం సాధించిన లతారెడ్డి గారికి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు చెప్పి శాలువాతో సత్కరించారు. విజయానికి కృషి చేసిన టిడిపి, కూటమి నాయకులను అభినందించారు. అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితెష్ రెడ్డి గారు నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను వివరించి సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారికి వినతి పత్రం అందజేశారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు.






**పోడూరు, ఆగస్టు 21,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ఏ ఎస్ ఎన్ఎమ్ కళాశాల యొక్క హెల్త్ కేర్ సెంటర్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు వారి సంయుక్త ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు పాలకొల్లు పట్టణంలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ యొక్క ఎడాప్టెడ్ విలేజెస్ అయిన యలవాని గరువు, అడవి పాలెం నందు అనంతరం ఎం.ఎం.కె. హై స్కూల్‌లో విద్యార్థులు, అధ్యాపకులు క్షయవ్యాధి (టీబీ)పై మరియు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులపై ముఖ్యంగా దోమలు రాకుండా పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి వంటి అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ పద్ధతులు, మరియు చికిత్స గురించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండటం పై ప్రజలకు అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రామకృష్ణ టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దానిని గుర్తించడం ఎలా, మరియు సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ఎంత అవసరం అనే విషయాలను వివరించారు. టీబీ వ్యాధి లక్షణాలైన దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి వాటి గురించి కూడా ఆయన వివరించారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు చాలా ముఖ్యమని, దీని ద్వారా వారు సమాజంలో టీబీ గురించి సరైన సమాచారాన్ని వ్యాపింపజేయగలరని అన్నారు. ఈ సదస్సును విజయవంతం చేసిన ఏ ఎస్ ఎన్ఎమ్ సంస్థకు మరియు పాల్గొన్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి విజయలక్ష్మి, హెల్త్ కేర్ కన్వీనర్ టీ జోస్నశ్రీ, యల్లవాని గురువు పంచాయతీ సిబ్బంది సిహెచ్ శివప్రసాద్ అడవి పాలెం పంచాయితీ సెక్రటరీ మరియు వారి సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడి కార్యకర్తలకు ఇబ్బంది కలిగించే యాప్లను తొలగించాలి







**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ న్యూస్) పోడూరు, ఆగస్టు -21 :** అంగన్వాడి అందిస్తున్న సేవలకు ఇబ్బంది కలిగించే యాప్లను వెంటనే తొలగించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన కొత్త సెల్ ఫోన్ లను వెంటనే అందించాలని సిఐటియు జిల్లా కౌన్సిల్ నాయకులు పిల్లి ప్రసాద్ అన్నారు.అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు తక్షణమే వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా నాయకులు కౌన్సిలర్ పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు.గురువారం పోడూరు మండలం,ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో పాలకొల్లు ప్రాజెక్ట్ పోడూరు మండలం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి ఉద్యోగ బాధ్యతల నిర్వహణ సమయంలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కౌన్సిలర్ పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని ,మినీల జీవో ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని,గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని కోరారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా 2019 నుండి ఇప్పటివరకు వేతనాలు పెంచలేదని గొడ్డు చాకిరీ చేస్తూ చాలీచాలని జీతాలతో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు జీవనం ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని విమర్శించారు.42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంచుతామని హామీని ఇచ్చి ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం కూటమి ప్రభుత్వం అంగనివాడీలను మోసం చేయటమేనని పేర్కొన్నారు. అంగన్వాడిలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయటం లేదని,పోషణ ట్రాకర్, బాల సంజీవని,యాప్ అమలకు ఫోన్లు పనిచేయడం లేదని,ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మరీ ముఖ్యంగా సరుకులన్నీ ఒకేసారి రాకపోవడంతో, నెట్వర్క్ సమస్య,సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బంది పడుతున్నారని కాబట్టి తక్షణమే ప్రభుత్వం అంగనవాడి వర్కర్స్ పడుతున్న సమస్యలను గుర్తించి మినీలను మెయిన్ వర్కర్లు గా మార్చుతూ జీవో ఇవ్వాలని ,అంగన్వాడి సెంటర్ నిర్వాణకు ఫైవ్ జి ట్యాబ్ ఇవ్వాలని, తక్షణమే అంగన్వాడీ యూనియన్ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో పాలకొల్లు ప్రాజెక్టు లీడర్ పీతల రాజమణి ,సహాయ కార్యదర్శి జె ఉమాదేవి, మండల లీడర్ ఆర్ కుమారి ,అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్నాయ్..ఒక్క అవకాశం ఇవ్వండి అయ్యా



**బద్వేల్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం లో ప్రభుత్వం వారు ఇచ్చినపట్ట భూములు కదా అని10 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి సుమారు 50 లక్షల రూపాయలు అప్పులు తెచ్చి అరటిపంటను సాగు చేశారు. కొందరుకొండ పోరంబోకు భూములు ఆక్రమించి బినామీ పేర్లతో ఆన్ లైన్ చేసుకుని దాదాపు400 ఎకరాలు అరటిపంట సాగుచేశారని వాటిని రద్దు చేసి భూములు సీజ్ చేసి విద్యుత్ కనెక్ష న్లు తొలగించడంతో వారికారణంగా మేము సాగుచేసుకున్న అరటి పంటలు ఎండిపోయేదశకు చేరుకున్నాయని, మాకు ఒక్క అవకాశం ఇచ్చి పంటకోసెంతవరకు విద్యుత్ పునరుద్ధరణ చేసి అప్పులభారం నుండి కాపాడాలని రైతులు జిల్లా కలెక్టర్, ఆర్డీఒ, తహశీల్దార్ లకు విన్నవించారు. కాశినాయన మండలం నాయునిపల్లి గ్రామ రెవెన్యూపొలంలో కొండపోరంబోకు భూములైన సర్వే నంబర్ 129-1 నందు 319 ఎకరాలు, సర్వేనెంబర్130లో 162.9 ఎకరాలు ప్రభుత్వ కొండ పోరం బోకు భూమిగా ఉందని, ఈ సర్వే నెంబర్లలో దాదాపు 400 ఎకరాలు ఆక్రమించుకొని కబ్జా చేశారనే పిర్యాదులు జిల్లా కలెక్టర్ కు వెళ్లాయి. దీంతో బద్వేలు ఆర్డీఒ ఆధ్వర్యం లో విచారించి సీజ్ చేశారు. ఈక్రమంలో ప్రక్కనేఉన్న నరసాపురం గ్రామస్తులకు పట్టాలు ఇచ్చిన భూములను నాయుని పల్లి కు చెందిన తోడేటి కృష్ణయ్య, రమణ య్య, వెంకతరామయ్య, సురేష్, వెంకటయ్య,లు ఒక్కొక్కరు దాదాపు 3 ఎకరాలు భూములను కొనుగోలు చేసి,ఒక్కొక్కరు 10 లక్షల రూపాయలు అప్పులు తెచ్చి అరటిపంట సాగుచేశారు. పంట ఏపుగా పెరిగింది. ఆక్రమించిన భూములను సీజ్ చేసి, విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు తొలగించి కనెక్షన్ లు తొలగించారు. దీంతో పంట నిలువునా ఎండిపోతుండటంతో వారం తా పంట కోసేంత వరకు ఒక్క అవకాశం ఇచ్చి ఆదుకోవాలని,పంట కోశాక, మీ చర్యలు ఎలా ఉన్నా అంగీకరిస్తామని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ మా విన్నపాలు మన్నించి మాకు విద్యుత్ పునరుద్ధరణ చేసి ఆదుకొని అప్పుల భారం నుండి కాపాడాలని వారు కోరారు.

## ఘనంగా ప్రపంచ వ్యవ్యాపారుల దినోత్సవం.



**పోడూరు, ఆగస్టు 21,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి పాలకొల్లు నందు గురువారం కళాశాలలో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్లో కార్యక్రమాలలో భాగంగా వాణిజ్య విభాగం మరియు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారుల దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించగా, ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్ గా నూలి భాస్కర్ విచ్చేసి ఒక వ్యాపారవేత్తగా సమాజంలో ఏ విధంగా ఎదగాలి, వ్యాపారవేత్త ఎదుర్కొంటున్నటువంటి సవాళ్లను ఉన్నటువంటి అవకాశాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు విపులంగా వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా డీ మన్మధరావు, వాణిజ్య అధ్యాపకులు ఎంటర్ప్యూర్ డే యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసి ప్రెసిడెంట్ శ్రీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కె భద్రాచలం, కన్వీనర్ డాక్టర్ ఎం రామకృష్ణ, మెంబర్ డాక్టర్ వి విజయలక్ష్మి, అర్థశాస్త్ర విభాగధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి, వాణిజ్య అధ్యాపకులు పి దుర్గేశ్వరి, కె .స్వర్ణలత, బి.ఆశాజ్యోతి ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్ప యాగం.



**కాకినాడ ఆగస్టు 21 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో సమరత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామి అమ్మవార్ల శ్రీ పుష్ప యాగాన్ని వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఏడు రోజులు పాటు స్వామి అమ్మవార్ల కళ్యాణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ లలిత బాలాజీ మహిళా సేవా కమిటీ వారు ఒమ్మంగిలోని ఉమా రామలింగేశ్వర ఆలయము నుండి మొదలుకుని గ్రామంలో గల నూకాలమ్మ, మహాలక్ష్మి, దుర్గాదేవి ఆలయముల నుండి మేల తాళాలతో ఊరేగింపుగా స్వామివారికి సారెను సమర్పించడం జరిగినది. ఆలయ కమిటీ సభ్యులు కొప్పన కోటేశ్వరరావు బ్రహ్మోత్సవాలలో స్వామివారికి వెండి పాదములను సమర్పించడం జరిగినది.శ్రీ బాలాజీ ఆలయ నిర్మాణ కమిటీ మరియు స్వామివారి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల ఆర్థిక సహాయ సహకారాలతో భారీ ఎత్తున అన్నదానం నిర్వహించబడినది భక్తులు విరివిగా పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## రౌతుపాలెంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**కాకినాడ ఆగస్టు 21 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు, అల్లూరి సేవలు చిరస్మరణీయమని,యువకులు ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామంలో కుటమి నాయకులు తాతాజీ సహకారంతో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని గురువారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో ఆదివాసీలు ఎదుర్కొన్న సమస్యలపై పోరాడి మన్యం వీరుడుగా పేరొందాడని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకునేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దాతను అభినందించారు .విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రౌతుపాలెం సర్పంచ్ కొంగన కుమార్ స్వామి,ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కుండల సాయికుమార్ యాదవ్,దాట్ల కృష్ణ వర్మ నిమ్మల రాంబాబు,లొండ లో వరాజు, ఇంటి బాబురావు,ఇళ్ల అప్పారావు, గుండం సత్తిబాబు, కోలా ధనబాబు, సాన బోయిన కుశరాజు, చోడిశెట్టి రమేష్ బాబు,జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, జిల్లా కార్యదర్శి రెడ్డి వరలక్ష్మి, నియోజవర్గం ఇంచార్జ్ కందా వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు వీర నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సభ్యులు రెడ్డి లోవరాజు, ఏనుగు ధర్మరాజు, గరికి నాగు, చింతాకుల రామకృష్ణ, జువ్విన తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## అన్నవరం దేవస్థానం ఉద్యోగులకు గ్రామస్థుల ఘన సన్మానం



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఉద్యోగులు శ్రీ పోల్నాటి లక్ష్మీనారాయణ, బండారు రమణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డు గ్రహీతలుగా ఎంపికైన సందర్భంలో, అన్నవరం గ్రామస్థులు మరియు వైఎస్సార్సీపీ నాయకులు వారిని దుస్సాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరమర్ల మధుబాబు, బొబ్బరాడ సత్య వరప్రసాద్, దేవస్థానం పదవీవిరమణ పొందిన బలువు హరిబాబు, పెద్దింటి లక్ష్మణ్, గణేశుల బాబ్జి, రాయి శ్రీనివాస్, కర్రీ రమేష్, దోమడా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహం ఏర్పాటు చేసేవారు, సంబంధిత పోలీసు స్టేషన్ లో ఎస్.హెచ్.ఓ అనుమతి తప్పకుండా తీసుకోవాలి

**వినాయకుని విగ్రహ ప్రతిష్టకు అన్ని నిబంధనలు పాటించాలి**

**జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,.గారు.**

**అన్నమయ్య జిల్లా రాయచోటి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి** ఈనెల 27 వ తేదిన వినాయక చవితి పండుగ సందర్భంగా, అన్నమయ్య జిల్లాలో వినాయక విగ్రహాలు ప్రతిష్ట చేసేవారు, ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారు సంబంధిత పోలీసు స్టేషన్ లో పోలీసు వారి అనుమతులు తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు,.ఐపీఎస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు, మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి ఎస్పీగారు వివరించారు. వినాయక ఉత్సవాల మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ విధానంలో అనుమతులు పొందాలన్నారు. అందుకోసం వెబ్ సైట్ ద్వారా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. ఆన్ లైన్ ద్వారా నిరభ్యంతర పత్రం పొందవచ్చున్నారు. అనంతరం పోలీసు అధికారి ఆమండపం ప్రాంతాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన జారీ చేస్తారని ఎస్పీగారు తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలపాలని, గుర్తింపు కార్డు నకలు కాఫీలు పోలీసు వారికి చూపించి అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయతీ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ/మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలని, వారు సూచించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా, వినాయక చవితి పందిళ్ళు, మండపాల వద్ద ఇసుక మరియు నీళ్ళ డ్రమ్ములు ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు కాంతివంతమైన, లైట్ల వినియోగంలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా విద్యుత్ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిష్టించనున్న వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జన ప్రదేశము, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను, తప్పని సరిగా పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. పెద్ద పెద్ద సౌండ్లతో లౌడ్ స్పీకర్లు పెట్టకూడదని భద్రత కొరకు రాత్రి సమయాలలో మండపాల వద్ద ఉత్సవ కమిటీ వారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాలలో పందిళ్ళు, మండపాలలో డబ్బులు, బంగారం లాంటివి, ఇతర విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వినాయక పందిళ్ళు, విగ్రహాల ఏర్పాటు చేసే ప్రాంతం గాని, రోడ్లపై ఉండరాదన్నారు. వినాయక పందిళ్ళ వలన రోడ్లపై వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఊరేగింపు సమయాలలో ఎక్కడ కులాలు, మతాలకు, పార్టీలకు అనుగుణంగా కాని వ్యతిరేకంగా రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేయరాదన్నారు. వినాయక విగ్రహం దగ్గర కానీ, విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో, ఇష్టం లేని వారిపై, తెలియని వ్యక్తులపై రంగులు చల్లడం, కోడి గుడ్లు, టమోటాలు వేయడం, డీజేలు, అసభ్యకర నృత్యాలు చేయరాదన్నారు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో, మద్యం లేదా మత్తు పదార్థాలను వాడిన వారు ఆ ప్రాంతంలో లేకుండా ఉండే విధంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. నిమజ్జనముల ఊరేగింపుకు పోలీసువారు అనుమతించిన సమయం, కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. వినాయక నిమజ్జనానికి వెళ్లే వాహనంపై, మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు మరియు మైనర్ లు ఉండరాదన్నారు. వినాయక నిమజ్జనానికి వెళ్లేటప్పుడు చిన్న పిల్లలను తీసుకువెళ్లరాదన్నారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. వినాయకచవితి పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని, ఎస్పీ గారు పేర్కొన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన, జరిగే అవకాశం వున్నా ముందుగానే సంబంధిత పోలీసు అధికారులకు, లేదా 112 నెంబర్ కు తెలియపరచాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ గారు పలు సూచనలు జాగ్రత్తలు



తెలిపారు. 1. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచాలి. ప్రధాన ఆలయాలు, వినాయక మండపాలు మరియు రద్దీ ప్రదేశాలలో అదనపు పోలీసు బలగాలను మోహరించాలి. నిరంతర గస్తీ, తనిఖీలు చేపట్టాలి. 2. ప్రతి విగ్రహం వద్ద పాయింట్ బుక్ పెట్టి, తనిఖి అధికారి, విగ్రహం వద్ద వున్న సిబ్బందిని తనిఖి చేస్తూ పాయింట్ బుక్ నందు నమోదు చేయాలి. 3. కొత్త విగ్రహాలను ప్రతిష్టించేవారికి ముందస్తుగా అనుమతులు మంజూరు చేయాలి. విగ్రహాల ప్రతిష్ట, నిమజ్జనం మరియు ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా పూర్తయ్యేలా చూసుకోవాలి. అవసరమైన చోట క్రేన్లు, నిమజ్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి. 4. అన్ని మతాల ప్రజలు సఖ్యతతో పండుగ జరుపుకునేలా చూడాలి. సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టి, ఎవరైనా రెచ్చగొట్టే సందేశాలను వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. కమ్యూనిటీ లీడర్లు, శాంతి కమిటీ సభ్యులతో కలిసి పనిచేయడం ద్వారా స్థానిక సమస్యలను పరిష్కరించుకోవాలి. 5. ప్రజలకు భద్రతా జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలి. ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించాలి. 6. సమస్యలను సృష్టించే వారిని ముందుగా గుర్తించి, స్థానిక వద్ద బౌండ్ ఓవర్ చేయాలి. 7. ప్రధాన విగ్రహ మండపాల దగ్గర అగ్నిమాపక సిబ్బంది మరియు ప్రథమ చికిత్స బృందాలను సిద్ధంగా ఉంచాలి. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకోవాలి. ఈ పండుగను శాంతియుతంగా మరియు సురక్షితంగా నిర్వహించాలని, నిమజ్జనం రోజు తగిన బందోబస్తు సిబ్బందితో ఏర్పాటు చేసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ

**రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా గారు**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 21 ప్రజా జ్యోతి** గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నివాసంలో గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా గారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ.మైనార్టీల అభివృద్ధి కె అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చెప్పారని తెలిపారు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు రాయచోటి నియోజకవర్గం లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వారి అభ్యున్నతికి అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి గారిని కోరారు.

# ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకోవాలని వైఎస్సార్సీపీ నేతల ప్రత్యేక పూజలు

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్సి ప్రసాద్** వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, సత్యదేవుని రాజగోపురం వద్ద గల రావిచెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సరమర్ల మధుబాబు, గణేశుల బాబ్జి, బలువు హరిబాబు, బి.ఎస్.వి. ప్రసాద్, రాయి శ్రీనివాస్, పెద్దింటి లక్ష్మణ్, కర్రీ రమేష్, దోమడా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఊబిలో చిక్కుకొని ముగ్గురు విద్యార్థులు మృతి



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 21 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో విషాదం నెలకొంది. ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటన రాజంపేట మండలం రాయచోటి రోడ్డు నందు గల బాలరాజుపల్లిలో ఇసుక డంపు దగ్గర చోటు చేసుకుంది. ఇసుక ఊబిలో చిక్కుకుని మృతి చెందారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. డంపు యాజమాన్యం ఏమైనా చేసిందా లేకుంటే దురదృష్టవశాత్తు వేరే ఏమైనా జరిగిందా తెలియాలంటే దర్యాప్తు చేపట్టవలసివుంది..

# ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకోవాలని వైఎస్సార్సీపీ నేతల ప్రత్యేక పూజలు



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్సి ప్రసాద్** వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, సత్యదేవుని రాజగోపురం వద్ద గల రావిచెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సరమర్ల మధుబాబు, గణేశుల బాబ్జి, బలువు హరిబాబు, బి.ఎస్.వి. ప్రసాద్, రాయి శ్రీనివాస్, పెద్దింటి లక్ష్మణ్, కర్రీ రమేష్, దోమడా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సర్టిఫికెట్‌లో శాతం తగ్గించి పెన్షన్ నిలిపివేయడం నేరం

**దివంగుల పింఛన్ తొలగించడం పాపం నేరం బాబు గారు**

**పేదవారి దివంగుల పింఛన్లు తొలగించడం వారి కడుపు కొట్టడం తప్పు బాబు గారు**

**వైయస్సార్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 21 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నది ఈ 15 నెలల్లో ఆరు లక్షలకు పైచిలుకు వృద్ధులు వితంతువుల పింఛన్లు తొలగించారు బాబు గారు పింఛను తొలగించడం చట్ట విరుద్ధం నేరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. చట్టపరంగా పోయిన వికలాంగుల వారి శాతం తగ్గించి పింఛన్లు తొలగించడం చట్టపరంగా నేరమని ఎన్నో కోర్టులు రుజువు చేశాయి కానీ చంద్రబాబు నాయుడు గారు అవన్నీ పక్కనపెట్టి ఈరోజు వికలాంగుల కడుపు కొడుతున్నారు ఇది చట్ట విరుద్ధం నేరమని చంద్రబాబునాయుడు గ్రహించాలి ఉదాహరణకి కోర్టు ఏం చెబుతున్నాయో చూడండి.హై కోర్ట్: ఇటీవల పలు ప్రాంతాల్లో వికలాంగుల పెన్షన్‌లు, డిసబిలిటీ సర్టిఫికెట్‌లో శాతం తగ్గించడం ఆధారంగా నిలిపివేయడం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య చట్టపరంగా సరైనది కాదని, ఇది హక్కుల ఉల్లంఘన మాత్రమే కాకుండా నేరం అని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.చట్టపరమైన హక్కులు 2016 2016) లోని సెక్షన్ 7 ప్రకారం వికలాంగులపై వివక్ష చూపరాదు..సెక్షన్ 24 ప్రకారం వికలాంగులకు పెన్షన్, సోషల్ సెక్యూరిటీ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత..సెక్షన్ 89 ప్రకారం ఈ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై శిక్షలు విధించవచ్చు..అలాగే, భారత రాజ్యాంగంలోని 14 (సమానత్వ హక్కు), 21(జీవన హక్కు), 41(సోషల్ సెక్యూరిటీ హక్కు) ఉల్లంఘన అవుతుంది.కోర్టు తీర్పులు శీట (1983) 1305 పెన్షన్ అనేది కరుణాపూర్వక అనుగ్రహం కాదు, ప్రతి పౌరుని హక్కు అని సుప్రీంకోర్టు తెలిపింది..2. కూనల్ సింగ్. (2003) 4 ౹ాజజ 524 వికలాంగుల హక్కులను తగ్గించడం, బెనిఫిట్స్ ఆపడం చట్ట విరుద్ధం అని తీర్పు ఇచ్చింది.3.స్టేట్ ఆఫ్ కేరళ జడ్జ్ .లక్ష్మీ కుట్టి. (2001) 3 326.పెన్షన్ అనేది సోషల్ సెక్యూరిటీ హక్కు అని కోర్టు స్పష్టం చేసింది.క్రిమినల్ నేరం కూడా అవుతుంది. సెక్షన్166 ప్రభుత్వ అధికారి చట్టవిరుద్ధంగా వ్యవహరించినప్పుడు శిక్ష. సెక్షన్ 420 మోసం చేసినట్లుగా పరిగణించబడుతుంది. సెక్షన్ 468 471 తప్పుడు డాక్యుమెంట్లు తయారు చేయడం ఉపయోగించడం. అందువల్ల, డిసబిలిటీ శాతం తారుమారు చేసి పెన్షన్ నిలిపివేయడం ఒక సివిల్ ఉల్లంఘన ం క్రిమినల్ నేరం. న్యాయ నిపుణుల హెచ్చరికగ "వికలాంగుల శాతం తగ్గించి పెన్షన్ నిలిపివేయడం చట్టపరంగా తప్పు. బాధితులు హైకోర్టులో 226) వేసి, పెన్షన్ పునరుద్ధరణతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు కూడా పెట్టవచ్చు" అని.వికలాంగుల పెన్షన్ పునరుద్ధరణ కోసం కావాల్సినవి.పెన్షన్ రద్దు అయిన లేదా నిలిపివేయబడిన వికలాంగులు, పెన్షన్ పునరుద్ధరణ కోసం కింది పత్రాలను తప్పనిసరిగా.తీసుకురావాలి: కావాల్సిన పత్రాలు 1.పాత పెన్షన్ కార్డు 2. సర్టిఫికెట్ (డిసబిలిటీ శాతం స్పష్టంగా కనిపించే విధంగా)3. ఆధార్ కార్డు దయవుంచి చంద్రబాబు నాయుడు గారు మరొకసారి ఆలోచించి ఈ వికలాంగుల వృద్ధుల పింఛలను కొనసాగించాలని వైయస్సార్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్ర నాయక్. సర్పంచ్ నాగయ్య. పలువురు పాల్గొన్నారు

# మాస్ సెలవు పై పంచాయతీ కార్యదర్శులు

**ఎంపీడీఓ సురేష్ బాబు వినత పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు**



**రాయచోటి ఆగస్టు 21 ప్రజా జ్యోతి** తమ సహాయ దయోగులైన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ రాయచోటి రూర ల్ మండలానికి చెందిన కార్యదర్శులు సామూహిక సెలవుపై వెళ్లారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సక్రమంగా నిర్వహించిన ఏదన్నా కారణంగా రాయచోటి డివిజన్ పరిధిలోని నలుగురు పంచాయతీ కార్యదర్శులను రెండు రోజుల క్రితం కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఇందుకు ఎందుకు నిరసనగా రాయచోటి మండలంలోని చెన్నముక్కపల్లి, శ్రీ నివాసులు,గొర్ల ముదివేడు రమాదేవి, సిబ్యాల వెంకటరమణ, పే మ్మాడపల్లి సాజియా, దిగుఅంబవరం శివలక్ష్మి, కాటిమాయకుంట మల్లికార్జున తదితర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సామూహిక సెలవు పై వెళ్లారు. ఈ మేరకు ఎంపీడీవో సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రభుత్వ పనుల్లో అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు బాపట్ల డీఎస్పీ



**బాపట్ల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ఉద్యోగుల పనుల్లో అంతరాయం కలిగించే చర్యలను ఏ విధంగానూ సహించబోమని బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు స్పష్టం చేశారు. వికలాంగుల పెన్షన్ల పునరుద్ధరణ కోరుతూ టవర్ ఎక్కిన చల్లా రామయ్యను పోలీసులు సురక్షితంగా కిందకు దించి ఆసుపత్రికి తరలించారు. ఈ నిరసనలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించి, అధికారుల విధులను అడ్డుకున్న కారణంగా కొంతమంది వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. చల్లా రామయ్యపై గతంలోనూ పలు కేసులు నమోదయ్యాయని గుర్తుచేస్తూ, టవర్లు ఎక్కి అధికారులను బెదిరించే ప్రయత్నాలు అసలు సహించబోమని డీఎస్పీ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు, ఎస్సైలు విజయ్‌కుమార్, చంద్రావతి పాల్గొన్నారు.

# నీతి అయోగ్ సంస్థ ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కృషి చేయండి

**జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**రాయచోటి, ఆగస్టు 21 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నీతి అయోగ్ సంస్థ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల్లో విశేష ఫలితాలు సాధించామని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో జరిగిన సంపూర్ణత అభియాన్ సమన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ, నీతి అయోగ్ సూచించిన పారామీటర్లలోని ఆరు పారామీటర్లలో లక్కిరెడ్డిపల్లి, కోడూరు, కురుమలకోట మండలాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేసి అభివృద్ధి సాధించారన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, హైపర్‌టెన్షన్, పోషకాహార పదార్థాల పంపిణీ, సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ, డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ వంటి కీలక అంశాల్లో మూడు నెలల వ్యవధిలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా కురుమలకోట మండలం ఆరు పారామీటర్లలో లక్ష్యాలు సాధించి బంగారు పతకాన్ని, కోడూరు మండలం ఐదు పారామీటర్లలో విజయాలు సాధించి వెండి పతకాన్ని, లక్కిరెడ్డిపల్లి మండలం నాలుగు పారామీటర్లలో లక్ష్యాలు సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నట్లు జెసి వెల్లడించారు. వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం అధికారులు మరింత కృషి చేసి ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని ఆయన సూచించారు. అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో చేతివృత్తుల మహిళలు తయారుచేసిన వస్తు ప్రదర్శనల స్టాల్ ను జాయింట్ కలెక్టర్ ప్రారంభించి సంబంధిత వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సి పెద్దయ్య, డిఆర్డిఏ పిడి



సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి హైమావతి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులతో చలగాటం ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకం..

పింఛన్ల తొలగింపుతో లబోదిబోమంటున్న వికలాంగులు

పాత సదరంలో 100% ఉన్నా తొలగింపు అన్యాయం

తొలగించిన వారికి ఓఏపీకి అర్హత ఉన్నా కన్వర్ట్ చేయకపోవడం బాధాకరం

చంద్రబాబు మార్క్ పాలనలో పింఛన్ దారుల గందరగోళం

అంగవైకల్యం శాతంలో తేడాలు చూపిన డాక్టర్లపై చర్యలు ఎందుకు తీసుకోలేదు..?

ఎంత శాతం ఉన్నా వికలాంగులకు పెన్షన్ ఇవ్వాలని ప్రజాసంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్, జరిపిటివిరాంజనేయులు డిమాండ్ చేశారు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 21 ప్రజా జ్యోతి** రీ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వికలాంగుల పెన్షన్లు తొలగించి కూటమి ప్రభుత్వం వికలాంగులతో చెలగాటం చేస్తోందని ప్రజా సంకల్పం వేదిక మీడియా జర్నలిజం వైస్ ప్రెసిడెంట్, వీరాంజనేయులు ఆరోపించారు. అన్నమయ్య జిల్లా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిరు ఉద్యోగులను తొలగించడం, నెలవారీ వచ్చే సామాజిక పెన్షన్లతో బ్రతుకుతున్న వారి పెన్షన్లు తొలగించడం తదితర విన్యాసాలతో ప్రజలను ఇబ్బంది పెడుతోంది అన్నారు. పింఛన్ల రి వెరిఫికేషన్ పేరుతో జిల్లాలో సుమారు వేల పెన్షన్లను రద్దు చేయడం అన్యాయం అన్నారు. ఇందులో దాదాపు అర్హులైన వారే ఉన్నారన్నారు. గతంలో 100% అంగవైకల్యం, పింఛన్ అర్హమైన 40% ఆపైన అంగవైకల్యం ఉందంటూ డాక్టర్లు ఇచ్చిన సర్టిఫికెట్లు, డాక్టర్ల తనిఖీ ఇప్పుడు మారిపోవటం గమనార్హం అన్నారు. ఒకే వ్యక్తికి రెండుసార్లు తనిఖీ చేసిన డాక్టర్లు వేరు వేరు పర్సంటేజ్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో నూటికి నూరు శాతం డాక్టర్ల వైఫల్యం కనిపిస్తోంది అన్నారు. ఈ విషయంలో ముందు ఎక్కువ పర్సంటేజ్ ఇచ్చి తర్వాత తక్కువ పర్సంటేజ్ చేస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. అంటే గతంలో పనిచేస్తున్న డాక్టర్లు అవినీతికి పాల్పడ్డారని మొదటిగా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇటు పాలకులు అటు డాక్టర్లు అంగవైకల్యం ఉన్న వారితో ఆడుకోవడం సరికాదన్నారు. అంగవైకల్యం అనేది పర్సంటేజీల్లో కొలవడం బాధాకరమన్నారు. ఎంత పర్సంటేజీ అంగవైకల్యం ఉన్నా వారు వికలాంగులే అన్నారు. కొద్ది శాతం అంగవైకల్యం ఉన్నవారు మామూలు మనుషులతో సమానమా...? అని ప్రశ్నించారు. అంగవైకల్యం ఎంత శాతం ఉన్నా వాళ్లు వికలాంగుల కింద లెక్కించాలన్నారు. వారి జీవనాధారమైన పింఛన్లను తీసేయటం సరికాదన్నారు. చేతనైతే పింఛన్ల మొత్తాన్ని పెంచాలి తప్ప తీయకూడదన్నారు. కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్ ఇవ్వకపోగా ఉన్నవి తీసేయటం బాధాకరమన్నారు. జిల్లాలో కొంతమంది వికలాంగులకు గతంలో 100% సదరం సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ రీ వెరిఫికేషన్ లో వారిని తొలగించడం అన్యాయం అన్నారు. తొలగించిన వారిలో వృద్ధులు ఉన్నప్పటికీ, వారు ఓఏపీకి అర్హులైనప్పటికీ వారిని కన్వర్ట్ చేయకపోవడం ఇంకా బాధాకరమన్నారు. గత కొన్ని రోజులుగా వికలాంగులు కన్నీరు మున్నీరవుతున్నారని, కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన చెందారు. పింఛన్లు తొలగింపుతో వారు లబోదిబోమంటున్నారు అన్నారు. చంద్రబాబు మార్కు పాలనతో పెంచినదారులు గందరగోళానికి గురవుతున్నారన్నారు. అంగవైకల్యం శాతం లో తేడాలు చూపించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వ చట్టాలు పింఛన్ దారుల తక్కువ శాతానికి అడ్డంకి అయితే 10 శాతం ఉన్నవారికి రూ. 1000లు, 20% ఉన్నవారికి రూ. 2000లు, 30% ఉన్నవారికి రూ.3000 లు అలా సాయం చేయలే తప్ప, ఉన్న పింఛన్ల తొలగించి, అంగవైకల్యంతో బాధపడిన వికలాంగుల జీవనాధారాన్ని తొలగించి వారి నోటి దగ్గర కూడు లాక్కోవడం సరికాదన్నారు. వికలాంగుల ఉసురు రాష్ట్రానికి మంచిది కాదన్నారు. అయినా ఒక ప్రభుత్వంలో అర్హులుగా గుర్తింపబడి పింఛన్లు పొందుతున్న వికలాంగులు, ఇంకో ప్రభుత్వంలో అనర్హులుగా గుర్తింపబడటం బాధాకరమన్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి తొలగించని పెన్షన్ లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు, కూటమి నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పింఛన్లతోనే బ్రతుకుతున్న వారి పట్ల నిబంధనలు సడలించాలన్నారు.

# దివ్యాంగ పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర..

డిజేబుల్డ్, ఆరోగ్య పెన్షన్లను తగ్గించే పనిలో చంద్రబాబు ప్రభుత్వం..

పుట్టుకతో వైకల్యం ఉన్నా.. అర్హత ఉన్నా పెన్షన్ల కోతలకు చర్యలు చేపట్టడం శోచనీయం..

15 నెలల పాలనా కాలంలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వక పోగా.. ఉన్న పెన్షన్లను తొలగొస్తుండడం ఏంటి?

10-15 ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న దివ్యాంగులు ఒక్క రోజులోనే అనర్హులా?

కూటమి ప్రభుత్వానికి పింఛన్ పథకాలు భారమా? లేక ప్రజలేభారమా?

కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 21 ప్రజా జ్యోతి** దివ్యాంగ పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ సి,ఎస్ టి,బిసి ,మైనారిటీ లకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న పెన్షన్లను తొలగించే పనిలో పడిందన్నారు. తొలివిడతగా దివ్యాంగ, ఆరోగ్య పెన్షన్లపై కన్నేసింద న్నారు. కూటమి వచ్చీ రాగానే కొత్త పంథాకు తెరదీసి, రీవేరిఫికేషన్, రీ అసెస్ మెంట్ పేరిట వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి సదరం సర్టిఫికెట్ చేయించు కోవాలని షరతు పెట్టిందని, వికలాంగత్వం ఎంత ఉందో వైద్యులతో ధృవీకరించి పర్సంటేజీతో సర్టిఫికెట్ను తీసుకు రావాలని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో గత పది,పేదిహేనేళ్లుగా పింఛను తీసుకుంటున్న వికలాంగులు సైతం మళ్లీ సదరం సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకుని, వైద్య పరీక్షలు చేయించు కున్నారన్నారు. ఇప్పుడు వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో చాలా మంది పింఛన్లను తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దివ్యాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారి బతుకులతో ఆటలాడుకుంటోందని, వారిపై ఎందుకంత కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారో చెప్పాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇస్తున్న పింఛను ఇప్పుడు ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు.అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా? అని ఆయన నిలదీశారు. అప్పటి సిఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.200 పింఛను తీసుకున్న వికలాంగులు అప్పుడు అర్హత సాధించి, ఇప్పుడు అర్హత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పుడు, ఇప్పుడూ రెండు సార్లూ తనిఖీలు చేసింది వైద్యులే కదా, ఇప్పుడు అంగవైకల్యం తగ్గిందని ధృవీకరిస్తున్న ఈ డాక్టర్లది తప్పా.. లేకపోతే అప్పుడు ఇచ్చిన వైద్యులది తప్పా అని ప్రజలే ప్రశ్నిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులను ఒక్కసారిగా అనర్హులుగా ప్రకటించడం న్యాయమా అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం పింఛన్లు సొమ్ము పెంచిది కాబట్టి పింఛనర్ల సంఖ్యను తగ్గించుకోవడానికే పింఛన్లలో కోత విధిస్తోందని ప్రజల నుంచే బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయన్నారు.జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలల కొకసారి కొత్త పెన్షన్లను మంజూరు చేసేవారని ఆయన గుర్తుచేశారు.అదే తరహాలో కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన కోరారు.

**అన్నమయ్య జిల్లాలో 3774 మందికి పెన్షన్లను తొలగించడానికి నోటీసులు జారీ...**

రాయచోటి నియోజక వర్గంలో 915 మందికి... మండలాల వారీగా... సంబేపల్లె: 118, చిన్నమండెం:65, గాలివీడు:229, రాయచోటి రూరల్ మండలం: 93, రాయచోటి మున్సిపాలిటీ: 85, లక్కిరెడ్డిపల్లె:133, రామాపురం: 192. వీరిలో పుట్టుక నుంచి వైకల్యంతో బాధపడుతున్న వారు ,మంచానికే పరిమితమైన శారీరక, మానసిక వైకల్యం ఉన్న వారికి, ఎన్నో ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్నవారున్నారు. వైకల్యశాతం తక్కువ, తాత్కాలిక వైకల్యం కారణంగా పింఛన్ నిలిపివేయనున్నట్లు మండల పరిషత్,మున్సిపల్ కార్యాలయాల నుంచి నోటీసులు అందచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నోటీసులు అందుకున్న వారు అర్హులుగా భావిస్తే తమ వివరాలను ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలలో అప్పీలు చేసుకోవాలని చేసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. సెప్టెంబర్ మాసం నుంచి వీరికి పెన్షన్లు వచ్చే అవకాశం ఉండదేమోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల శోకం రాష్ట్రానికి మంచిది కాదన్నారు.సదరం ధ్రువీకరణ పత్రాల కోసం నడవలేనివారిని తరచూ ఆసుపత్రుల చుట్టూ తిప్పడం సమంజసం కాదన్నారు.

**స్పౌజ్ పెన్షన్లు కొత్తవి అంటూ ప్రచారం...**

గత జగన్ ప్రభుత్వంలో పెన్షన్ దారుడు మృతి చెందితే మరుసటి నెలనుంచే అతని భార్యకు (స్పౌజ్) పెన్షన్ మంజూరు అయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ సైట్ ను క్లోజ్ చేయడంతో ఈ తరహా పెన్షన్లు మంజూరు ఆగిపోయిందన్నారు. 2024 నవంబర్ తర్వాత పెన్షన్ లబ్ధిదారుడు మృతి చెందిన వారికి మాత్రమే స్పౌజ్ పెన్షన్లు ను ఈ ప్రభుత్వం ఇచ్చిందన్నారు.వీటినే కొత్త పెన్షన్లు అన్నట్లుగా కూటమి నాయకులు హడావుడి చేశారన్నారు భర్తను (పెన్షన్ రాని) కోల్పోయి తీవ్ర ఇబ్బందులలో ఉన్న నిరుపేద మహిళలుకు ఒక్కరికీ కూడా సాదారణ వితంతు పెన్షన్లును ఇవ్వక పోవడం దారుణమన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వడం ఒక్క జగన్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు.

**పెన్షన్ ల తొలగింపుపై ప్రభుత్వం పునరాలోచించాలి..**

**అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ అందించాలి..**

నిరుద్యోగం, ఆర్థిక బాధలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు , దివ్యాంగులకు పెన్షన్‌లు ఓ శ్వాస వలె ఉన్నాయన్నారు.. ఇప్పుడు వాటిని కూడా తీసేయడమంటే, వారిని రోడ్డున పడేయడమేనని, మానవత్వానికి విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే తుది నిర్ణయం తీసుకుని పెన్షన్‌లను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు వేరే... పింఛన్లు వేరేనని, అర్హుడికి పింఛన్ ఇవ్వాలన్నదే నిజమైనసంక్షేమమన్నారు.పదేళ్ళు..పదిహేనేళ్లు.. ఇరవై ఏళు ్లగా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి ఒక్కరోజులో అనర్హుడవడం వెనుక ఉన్న దురుద్దేశాన్ని ప్రభుత్వమొకసారి పునఃసమీక్షించాలని , దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## రామయ్య నిరసనకు సంఘీభావం పోలీస్ స్టేషన్ చేరిన మాజీ మంత్రి నాగార్జున



**బాపట్ల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్లలో వికలాంగుల పెన్షన్ రద్దుపై వైసిపి వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షుడు మెరుగు నాగార్జున అక్కడికి చేరుకొని రామయ్యను కిందకు దిగమని కోరారు. టవర్ నుంచి దిగిన రామయ్యను పోలీసులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, కలెక్టర్ వద్దకు తీసుకెళ్తానంటూ నాగార్జున పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కలెక్టర్ ఆదేశాలపై ఆర్డీవో గ్లోరియా ఘటన స్థలానికి చేరుకుని వైసిపి నాయకుల నుంచి మెమొరాండం స్వీకరించారు. అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్న వైసిపి నాయకులను స్టేషన్‌లో నాగార్జున పరామర్శించారు

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

మెదక్

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటా రని, ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పిషరెన్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం తలారి అన్వేష్ సొసైటీ మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం

పటాన్ చెరు

జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయవాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరుతోందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు న్యాయం పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని, చిన్నచిన్న కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. కోర్టు ఏర్పాటుతో జిన్నారం మండలానికి మరో గుర్తింపు లభించబోతోందని, న్యాయవాదులకు కూడా విస్తృత స్థాయిలో అవకాశాలు కలుగుతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసి,ఈ నెల 24వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com